# శుభోదయం

ప్రతీ అక్షరం.. ప్రజా సమరం...

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి, సంపుటి : 01, సంచిక : 290, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శుక్రవారం - 03- జనవరి - 2025




## బెంగాల్‌లో చొరబాట్లకు కేంద్రం పాత్ర.. బంగ్లాదేశీయులను బీఎస్ఎఫ్ అనుమతిస్తోంది

కేంద్రం 'నీచమైన బ్లూప్రింట్' అమలు చేస్తున్నదని విమర్శ

'వివిధ ప్రాంతాల నుంచి బెంగాల్‌లోకి చొరబాట్లను బీఎస్ఎఫ్ అనుమతిస్తోంది

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ రాష్ట్రంలోకి చొరబాట్లకు కేంద్ర ప్రభుత్వం ముఖ్య పాత్ర పోషిస్తున్నదని విమర్శించారు. అందుకే మిగతా 2లో..



## చిన్నయి కృష్ణదాస్‌కు దక్కని ఊరట.. బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన బంగ్లాదేశ్ కోర్టు!

చిన్నయి కృష్ణదాస్ బెయిల్ కోసం పదకొండు మంది లాయర్ల బృందం ప్రయత్నం

బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన చటోగ్రాం కోర్టు

కేసు తీవ్రత దృష్ట్యా బెయిల్ ఇవ్వలేమన్న బంగ్లాదేశ్ కోర్టు

**న్యూఢిల్లీ,:** బంగ్లాదేశ్ జైల్లో ఉన్న ఇస్కాన్ గురువు చిన్మయి కృష్ణదాస్‌కు అక్కడి కోర్టులో బెయిల్ లభించలేదు. ఆయన దేశద్రోహం నేరారోపణలు ఎదుర్కొంటున్నాడు. ఆయన బెయిల్ కోసం

# కోటిమంది కార్యకర్తల బీమాకు అవగాహన ఒప్పందం

- యునైటెడ్ ఇండియాతో పార్టీ తరపున లోకేశ్ ఎంఓయూ
- జనవరి 1 నుంచే ఇన్సూరెన్స్ కవర్ అయ్యేలా ఒప్పందం
- కోటిమంది కార్యకర్తల బీమా కోసం తొలివిడతలో రూ.42 కోట్లు చెల్లించిన పార్టీ
- ఈ ఒప్పందం ప్రకారం కార్యకర్తలకు రూ.5లక్షల ప్రమాద బీమా



అమరావతి : ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శరవేగంగా జరుగుతున్న విషయం తెలిసిందే. మరికొన్ని రోజుల్లో సభ్యత్వ నమోదు చారిత్రాత్మక మైలురాయిని చేరుకోబోతున్న నేపథ్యంలో కోటిమంది కార్యకర్తలకు ప్రమాద బీమా కల్పించేలా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఇన్సూరెన్స్ కంపెనీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఈమేరకు మంత్రి లోకేశ్, యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్, ప్రాగ్మాటిక్ ఇన్స్యూరెన్స్ బ్రోకింగ్ ప్రతినిధులు ఎంఓయూపై సంతకాలు చేశారు. కోటిమంది కార్యకర్తల కోసం ఒకేమారు ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించడం రాజకీయ పార్టీల చరిత్రలో ఇదే ప్రథమం. ఒప్పందం ప్రకారం 2025 జనవరి 1 నుంచి 2025 డిసెంబర్ 31 వరకు కోటిమంది కార్యకర్తల బీమా కోసం తొలివిడతలో రూ.42 కోట్లు పార్టీ చెల్లించింది. వచ్చే ఏడాది కూడా దాదాపు ఇదే మొత్తంలో ప్రీమియం సొమ్మును పార్టీనే చెల్లిస్తుంది. ఈ ఒప్పందం ప్రకారం కార్యకర్తలకు రూ.5లక్షల ప్రమాద బీమా లభిస్తుంది. కార్యకర్తల సంక్షేమనిధి సారధిగా యువనేత నారా లోకేశ్ బాధ్యతలు మిగతా 2లో..

# ఈ నెల 8న విశాఖకు ప్రధాని నరేంద్ర మోదీ రాక

నేరుగా ఏయూ ఇంజనీరింగ్ కాలేజీకి..

అక్కడి నుంచే పలు ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన

హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్

కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రాజెక్టుకు శ్రీకారం



అమరావతి : ఏపీలోని అనకాపల్లి జిల్లా పూడిమడక వద్ద రూ.85 వేల కోట్లు పెట్టుబడులతో కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది . ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 8న ఏపీలోని విశాఖ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు అధికారిక ప్రకటక ఖరారయ్యిందని జిల్లా అధికారులు వెల్లడించారు. ప్రధాని 8వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుని అక్కడి నుంచి ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల మైదానానికి చేరుకుంటారని వివరించారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో ఏర్పాటుకానున్న గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుతో పాటు రైల్వేజోన్ పరిపాలన భవనాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగిస్తారని వెల్లడించారు. ప్రధానితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ పూర్తి అయితే భారతదేశంలోనే అతిపెద్ద గ్రీన్ హైడ్రోజన్ ప్రొడక్షన్ ఫెసిలిటీగా ఏపీ నిలుస్తుంది. భారీ ప్రాజెక్టు కోసం ప్ర 1200 ఎకరాలు కేటాయించింది. 600 ఎకరాల్లో భారతదేశంభుత్వంలోనే అతిపెద్ద గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. రోజుకు 1100 టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఈ ప్లాంట్ ఏర్పాటు చేయనుందని అధికారులు తెలిపారు. 300 ఎకరాల్లో ఎలక్ట్రోలైజర్లు, సోలార్ పీవీ, బ్యాటరీ స్టోరేజీల ఇండస్ట్రియల్ హబ్, మరో 300 ఎకరాలను మౌలిక వసతుల కల్పనకు కేటాయించారు.

## రైతు భరోసాకు దరఖాస్తులు ఇవ్వాలా? ప్రభుత్వంపై కవిత ఆగ్రహం



షరతులు, నిబంధనల పేరుతో అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నమని మండిపాటు

ఎలాంటి నిబంధనలు లేకుండా రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్

కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని చూసుకున్నారన్న కవిత


# కొత్త సంవత్సరంలో రేవంత్ పొలిటికల్ క్లాస్

- గెలవటం గొప్పేం కాదని.. రెండోసారి గెలుపే గొప్పగా
- కొత్త ఏడాదిలో ప్రజలకు మరింత చేరువ కావాలి
- "ప్రజలు ఒకసారి ప్రతికూల తీర్పు ఇచ్చిన తర్వాత అసలు రాజకీయం ఏమిటో అర్థమవుతుంది



మీరేమిటో తెలిసిన తర్వాత.. మీ పని తీరు అర్థం చేసుకున్న తర్వాత రెండోసారి గెలిపిస్తేనే గొప్ప విషయం. పెళ్లిళ్లు.. ఇతర కార్యక్రమాలకు వెళ్లి వస్తుండాలి. ఆసక్తికర రాజకీయ సన్నివేశం ఒకటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో చోటు చేసుకుంది. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆయనకు కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద ఎత్తున పార్టీ ప్రజాప్రతినిధులు.. పార్టీ నేతలు క్యూ కట్టారు. ఈ సందర్భంగా మొదటిసారి గెలిచిన ఎంపీలు. ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ సరదాగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొత్త ఏడాదిలో ప్రజలకు చేరువ కావాలన్న విషయాన్ని వారికి చెప్పిన ముఖ్యమంత్రి.. తొలిసారి గెలవటం గొప్పేం కాదని.. రెండోసారి గెలుపే గొప్పగా పేర్కొన్నారు. "ప్రజాప్రతినిధిగా మీరు చేసే పనులన్నీ ప్రజలకు రిజిస్టర్ అవుతుంటాయి. అన్ని విషయాలను వారు గుర్తు పెట్టుకుంటారు. మొదటిసారి మీపై చాలా అంచనాలతో గెలిపిస్తారు. అది గొప్ప విషయం కాదు. మీరేమిటో తెలిసిన తర్వాత.. మీ పని తీరు అర్థం చేసుకున్న తర్వాత రెండోసారి గెలిపిస్తేనే గొప్ప విషయం. పెళ్లిళ్లు.. మిగతా 2లో..

## అమెరికాలో విజృంభిస్తున్న వైరస్ అధికారుల వార్నింగ్ బెల్స్



**న్యూఢిల్లీ,:** అమెరికాలో నోరో వైరస్ విజృంభిస్తోంది. డిసెంబర్ మొదటి వారంలో 91 కొత్త కేసులు నమోదు కావడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వైరస్ వ్యాప్తిని అడ్డుకోవాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. యూఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ మిగతా 2లో..

## పవన్ కల్యాణ్ ఆర్థిక సాయం.. ఫిష్ వెంకట్ భావోద్వేగం..

గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఫిష్ వెంకట్

సినిమాలకు దూరం కావడంతో ఆర్థికంగానూ ఇబ్బందులు

సాయం కోసం భార్య సూచనతో పవన్‌ను కలిసిన వెంకట్




## రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ కీలక నిర్ణయాలు...



- సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయం
- ఐటీ చెల్లింపు, భూమి పరిమితిని పెట్టవద్దని అభిప్రాయపడిన కమిటీ
- రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయం

## ఏపీలో పథకాలపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం



"మనం ఇచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాల్సిందే"

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో సూపర్ సిక్స్ పథకాలపై చర్చ

సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేందుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది

పాఠశాలల పునప్రారంభంలోపు మెగా డీఎస్సీ అమలు చేయాలని స్పష్టం

అమరావతి,: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతగానో కృషిచేస్తున్నారు. వీలైనంత తర్వగా పథకాలను అమలు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇచ్చిన హామీల్లో భాగంగా ఇప్పటికే మిగతా 2లో..

## రైతుల ఖాతాల్లో నగదు జమ..




హైదరాబాద్,: రైతు భరోసా పంపిణీపై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ పథకం అమలు విధి విధానాల కోసం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ.. గురువారం నాడు కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు మంత్రివర్గ సభ్యులు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలి.. ఎంతమేర భూమికి ఇవ్వాలి.. ఈ పథకానికి సంబంధించిన నిధులు రైతుల ఖాతాల్లో ఎప్పటి నుంచి జమ చేయాలి.. అనే అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది.

## బెంగాల్‌లో చొరబాట్లకు కేంద్రం పాత్ర.. బంగ్లాదేశీయులను బీఎస్ఎఫ్ అనుమతిస్తోంది

మొదటి పేజీ తరువాయి

తమ రాష్ట్రంలోకి చొరబాట్లకు కేంద్ర ప్రభుత్వం ముఖ్య పాత్ర పోషిస్తున్నదని విమర్శించారు. అందుకే బంగ్లాదేశీయుల చొరబాట్లను బీఎస్ఎఫ్ అనుమతిస్తున్నదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానిది 'నీచమైన బ్లూప్రింట్' అని మండిపడ్డారు. బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు బెంగాల్‌లో శాంతికి విఘాతం కలిగిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల ఆరోపించారు. అలాగే ఓటు బ్యాంకు కోసం బంగ్లాదేశీయులకు సంబంధిత పత్రాలను టీఎంసీ అందజేస్తున్నదని, వారి చొరబాట్లకు సహకరిస్తున్నదని బీజేపీ విమర్శించింది. కాగా, గురువారం అధికారులతో సమావేశం సందర్భంగా సీఎం మమతా బెనర్జీ ఈ ఆరోపణలపై స్పందించారు. రాష్ట్రాన్ని అస్థిరపరిచేందుకు బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లను కేంద్ర బలగాలు అనుమతిస్తున్నాయని ఆరోపించారు. కేంద్రం 'నీచమైన బ్లూప్రింట్' అమలు చేస్తున్నదని విమర్శించారు. 'వివిధ ప్రాంతాల నుంచి బెంగాల్‌లోకి చొరబాట్లను బీఎస్ఎఫ్ అనుమతిస్తోంది. మహిళలను చిత్రహింసలకు గురిచేస్తోంది. సరిహద్దులను టీఎంసీ కాపాడటం లేదు. సరిహద్దు మా చేతుల్లో లేదు. కాబట్టి చొరబాట్లను టీఎంసీ అనుమతించిందని ఎవరైనా ఆరోపిస్తే, అది బీఎస్ఎఫ్ బాధ్యత అని నేను ఎత్తి చూపుతా' అని అన్నారు. మరోవైపు సరిహద్దులో చొరబాట్ల గురించి రాష్ట్ర పోలీసులతో పాటు కేంద్రం వద్ద కూడా సమాచారం ఉందని మమతా బెనర్జీ తెలిపారు. డీజీపీ రాజీవ్ కుమార్‌తోపాటు స్థానిక వర్గాల నుంచి తనకు సమాచారం అందిందని చెప్పారు. దీని గురించి కేంద్రానికి ఘాటుగా లేఖ రాస్తానని అన్నారు. అలాగే చొరబాట్లను బీఎస్ఎఫ్ అనుమతించే ప్రాంతాలను గుర్తించి దర్యాప్తు చేయాలని డీజీపీని ఆదేశిస్తానని స్పష్టం చేశారు. కాగా, పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌లో శాంతి నెలకొనాలని ఆశిస్తున్నట్లు మమతా బెనర్జీ తెలిపారు. 'మాకు శత్రుత్వం లేదు. కానీ గూండాలను ఇక్కడకు అనుమతిస్తున్నారు. వారు నేరాలకు పాల్పడి సరిహద్దు దాటి తిరిగి వస్తున్నారు. ఈ చొరబాట్లను బీఎస్ఎఫ్ అనుమతిస్తోంది. ఇందులో కేంద్రం పాత్ర కూడా ఉంది' అని అన్నారు. బెంగాల్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు ఆజ్యం పోసే ప్రయత్నం ఎవరైనా చేస్తే నిరసనలు తప్పవంటూ కేంద్రాన్ని హెచ్చరించారు.

## చిన్మయి కృష్ణదాస్‌కు దక్కని ఊరట.. బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన బంగ్లాదేశ్ కోర్టు!

**న్యూఢిల్లీ,:** బంగ్లాదేశ్ జైల్లో ఉన్న ఇస్కాన్ గురువు చిన్మయి కృష్ణదాస్‌కు అక్కడి కోర్టులో బెయిల్ లభించలేదు. ఆయన దేశద్రోహం నేరారోపణలు ఎదుర్కొంటున్నాడు. ఆయన బెయిల్ కోసం పదకొండు మంది లాయర్ల బృందం ప్రయత్నించింది. కానీ అక్కడి చటోగ్రాం కోర్టు ఆయన బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. బెయిల్ పిటిషన్‌పై అరగంట పాటు చటోగ్రాం కోర్టులో వాదనలు జరిగాయి. ఈరోజు విచారణ సందర్భంగా కోర్టు వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. కేసు తీవ్రత దృష్ట్యా ప్రస్తుతానికి చిన్మయి కృష్ణదాస్‌కు బెయిల్ ఇవ్వలేమని కోర్టు తెలిపింది. బంగ్లాదేశ్ జెండాను ఆవమానించారనే ఆరోపణలతో 2024 నవంబర్ 25న పోలీసులు చిన్మయి కృష్ణదాస్ అరెస్ట్ చేశారు. ఆ తర్వాత అతనిని జైలుకు పంపించారు. అయితే చిన్మయి కృష్ణదాస్ తరపున వాదనలు వినిపించేందుకు ప్రయత్నించిన న్యాయవాదులపై కొందరు దుండగులు దాడికి పాల్పడ్డారు. దీంతో ఆయన కేసును వాదించేందుకు ఎవరూ ముందుకు రాలేదు. అయితే చిన్మయి భాగస్వామిగా ఉన్న సమ్మిళిత సనాతన జాగరణ్ జోతే అనే సంస్థ పదకొండు మంది లాయర్లతో ఓ బృందాన్ని ఏర్పాటు చేసింది.

## రైతు భరోసాకు దరఖాస్తులు ఇవ్వాలా? ప్రభుత్వంపై కవిత ఆగ్రహం

**హైదరాబాద్, :** రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రైతు భరోసాకు నిబంధనలు పెట్టవద్దని ఆమె డిమాండ్ చేశారు. గురువారం తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ... రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు. రైతు భరోసా కోసం రైతులకు షరతులు విధించడమేమిటని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా? అని ప్రశ్నించారు. ఎలాంటి నిబంధనలు లేకుండా బేషరతుగా రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రజాపాలన దరఖాస్తుల పేరిట ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిందని గుర్తు చేశారు. ఇంకా ఎన్ని దరఖాస్తులు తీసుకుంటారని నిలదీసింది. రైతులను వ్యవసాయం చేసుకోనిస్తారా? లేక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుతారా? అని మండిపడ్డారు. కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారని, కానీ ఈ కాంగ్రెస్ నాయకులు రైతాంగాన్ని కుదేలు చేస్తున్నారన్నారు. షరతులు, నిబంధనలు పెట్టి పెట్టుబడి సాయంగా ఇచ్చే రైతు భరోసాను ఎగవేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు.

కమిటీల పేరుతో కాలయాపన: ఏలేటి మహేశ్వర్ రెడ్డి

కౌలు రైతులు, రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. రైతు భరోసా రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామని చెప్పారని, కానీ ఇప్పటి వరకు ఇచ్చింది లేదన్నారు. రైతు కూలీలకు ఆర్థిక భరోసా దక్కకుండా ఎవరు అడ్డుకుంటున్నారని నిలదీశారు. బడ్జెట్‌లో కేటాయింపులు చేసి కూడా ఇవ్వలేదన్నారు. రైతు భరోసాపై సబ్ కమిటీ వేసి ఐదు నెలలు గడిచినా ఇప్పటి వరకు విధివిధానాలు ఖరారు చేయలేదని విమర్శించారు.

## రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ కీలక నిర్ణయాలు...

**హైదరాబాద్, :** రైతు భరోసా కోసం తెలంగాణ ప్రభుత్వం త్వరలో దరఖాస్తులను స్వీకరించనుంది. రైతు భరోసాపై మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు కేబినెట్ సబ్ కమిటీ ఈరోజు సమావేశమైంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితిని పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. అలాగే, రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క చైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు సభ్యులుగా ఉప సంఘం ఏర్పాటైంది. ఈ కేబినెట్ సబ్ కమిటీ పలుమార్లు భేటీ అయింది. కాగా, అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములను గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు రైతు భరోసా దరఖాస్తులు స్వీకరించే అవకాశముంది. సంక్రాంతి పండుగ తర్వాత ప్రభుత్వం రైతు భరోసాను ఇవ్వనుంది. ఎల్లుండి జరిగే కేబినెట్ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

## రైతుల ఖాతాల్లో నగదు జమ..

మొదటి పేజీ తరువాయి

అనే అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది.

మళ్లీ అప్లికేషన్స్..

క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని చర్చించారు. అలాగే.. రైతు భరోసా కోసం రైతుల నుంచి అప్లికేషన్స్ తీసుకోవాలని నిర్ణయించారు. జనవరి 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించారు. అయితే, ఈ తేదీలను ఇంకా ఖరారు చేయలేదు. ఇక జనవరి 14వ తేదీన సంక్రాంతి పర్వదినం సందర్భంగా.. రైతుల ఖాతాల్లో రైతు భరోసా పథకం నిధులు జమ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

## పవన్ కల్యాణ్ ఆర్థిక సాయం.. ఫిష్ వెంకట్ భావోద్వేగం..

**హైదరాబాద్, :** టాలీవుడ్ నటుడు ఫిష్ వెంకట్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసిందే. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయనకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అండగా నిలిచారు. ఈ విషయాన్ని ఆయన తాజాగా ఓ వీడియో ద్వారా వెల్లడించారు. అనారోగ్యం కారణంగా సినిమాలకు దూరం కావడంతో వెంకట్ ఆర్థికంగానూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ క్రమంలో చాలా మంది ప్రముఖ నటులు తెలుసు కనుక ఈ కష్టసమయంలో ఎవరినైనా సాయం కోరాలని కుటుంబ సభ్యులు సూచించినట్లు ఆయన పేర్కొన్నారు. దాంతో సాయం విషయమై తన భార్య సువర్ణ ఒత్తిడి మేరకు పవన్‌ను కలిసినట్లు వెంకట్ చెప్పారు. పవన్‌ను కలిసి, తన అనారోగ్య సమస్యను వివరించడంతో వెంటనే అన్ని విధాలా సహాయం చేస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. అలాగే తన ఆర్థిక ఇబ్బందులను గమనించి తన బ్యాంకు ఖాతాలో వెంటనే రూ. 2 లక్షలు జమ చేయించారని వెంకట్ పేర్కొన్నారు. తనను ఈ కష్టకాలంలో ఆదుకున్న పవన్ కల్యాణ్, ఆయన కుటుంబం ఎప్పుడూ ఆనందంగా ఉండాలని దేవుడ్ని కోరుకుంటున్నానని ఫిష్ వెంకట్ భావోద్వేగానికి గురయ్యారు. ఈ వీడియోను పవన్ అభిమానులు షేర్ చేయగా వైరల్ అవుతోంది.

## కోటిమంది కార్యకర్తల బీమాకు అవగాహన ఒప్పందం

మొదటి పేజీ తరువాయి

ఈ ఒప్పందం ప్రకారం కార్యకర్తలకు రూ.5లక్షల ప్రమాద బీమా లభిస్తుంది. కార్యకర్తల సంక్షేమనిధి సారథిగా యువనేత నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టాక కేడర్ సంక్షేమమే లక్ష్యంగా విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. కార్యకర్తల సంక్షేమానికి ఇప్పటి వరకూ రూ.138 కోట్లు ఖర్చుచేశారు. గత ప్రభుత్వంలో కేసుల్లో ఇరుక్కున్న కేడర్ కోసం న్యాయవిభాగాన్ని ఏర్పాటు చేశారు. వివిధ ప్రమాదాల్లో దెబ్బతిన్న కార్యకర్తలను ఆదుకునేందుకు కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేశారు. మృతిచెందిన కార్యకర్తల పిల్లల కోసం హైదరాబాద్‌తో పాటు కృష్ణా జిల్లా చల్లపల్లిలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేసి ఉచితంగా విద్యనందిస్తున్నారు. కుటుంబసభ్యుల మాదిరి పార్టీ కేడర్ ను కంటికి రెప్పలా కాపాడుకునేందుకు లోకేశ్ చేస్తున్న కృషిపై కార్యకర్తల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# ఏపీలో పథకాలపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం



అమరావతి,: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతగానో కృషిచేస్తున్నారు. వీలైనంత తర్వగా పథకాలను అమలు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇచ్చిన హామీల్లో భాగంగా ఇప్పటికే ఫించన్ పెంపు, దీపం పథకాలను, మెగా డీఎస్సీ ప్రకటన, అన్న కాంటీన్ల పునరుద్దరణ వంటి వాటిని అమలు చేశారు. అలాగే మరికొన్ని హామీలను కూడా అమలు చేసే దిశగా సీఎం ముందుకు వెళ్తున్నారు. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో సూపర్ సిక్స్ పథకాలపై చర్చ జరిగింది. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేందుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. అలాగే పలు కీలక పథకాలకు కూడా కేబినేట్ ఆమోదం తెలిపింది. వచ్చే విద్యాసంవత్సరంలోపు తల్లికి వందనం అమలు చేయాలని ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేసింది. పీఎం కిసాన్‌కు కేంద్రం డబ్బులు విడుదల చేసినప్పుడు రాష్ట్రంలో రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయాలని ఆదేశాలు ఇచ్చింది. రైతులకు కేంద్రం ఇస్తున్న రూ.10 వేలతో పాటు ఏపీ ప్రభుత్వం మరో రూ.10 వేలు ఇవ్వాలని నిర్ణయించారు. పాఠశాలల పునప్రారంభంలోపు మెగా డీఎస్సీ అమలు చేయాలని స్పష్టం చేశారు. విద్యాసంస్థల యాజమాన్యాలతో మాట్లాడి కొత్త విద్యాసంవత్సరం ఫీజ్ రీఎంబర్స్‌మెంట్ చెల్లింపులు చేయాలని కేబినెట్‌లో నిర్ణయించారు.

ఒక్కొక్కటీ ప్రారంభిద్దాం...


మంత్రివర్గ సమావేశం అనంతరం మంత్రులతో సీఎం చంద్రబాబు ముఖ్య అంశాలపై చర్చించారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో జగన్ 21వేల కోట్ల రూపాయల ఉద్యోగుల సేవింగ్ నిధులు మళ్లించాడని.. ఉద్యోగులకు ఎలా న్యాయం చేయాలనే దానిపై చర్చ జరిపారు. జగన్ ఉద్యోగులకు చేసిన నష్టం భర్తీకి ప్రత్యామ్నాయం చూసి వారికి న్యాయం చేయాలని సీఎం సూచించారు. ఆర్థిక వెసులుబాటు బట్టి ఒక్కో ఎన్నిక హామీ అమలు చేసుకెళ్దామన్నారు సీఎం. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా ఫించన్ పెంపు, అన్న కాంటీన్లు పునరుద్ధరణ, దీపం పథకం అమలు, మెగా డీఎస్సీ ప్రకటన చేశామని తెలిపారు. కొత్త ఏడాది ఆర్థిక వెసులుబాటు బట్టి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు, ఆడబిడ్డ నిధి పథకాలు ఒక్కొక్కటీ ప్రారంభిద్దామని మంత్రులతో చంద్రబాబు అన్నారు. కళాశాలలకు ఫీజ్ రీఎంబర్స్‌మెంట్ నేరుగా ప్రభుత్వం చెల్లిస్తుంది కాబట్టి ఎక్కడా విద్యార్థులు చదువుకు ఇబ్బంది పడకుండా కలెక్టర్లకు బాధ్యత అప్పగించాలని నిర్ణయించారు. ఫీజ్ రీఎంబర్స్‌మెంట్ భారం విద్యార్థులపై లేకుండా కళాశాలలకు దశల వారీ చెల్లింపులు చేస్తూ విద్యాసంస్థలు, తల్లిదండ్రులకు భరోసా ఇవ్వాలని నిర్ణయించారు.

సర్టిఫికెట్లు ఆపొద్దు...

"మనం ఇచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాల్సిందే" అని సీఎం అన్నారు. ఆర్టీసీ బస్‌లో ఉచిత ప్రయాణంపై మంత్రుల అభిప్రాయాలను ముఖ్యమంత్రి అడిగిన తెలుసుకున్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం ముందు అమలు జరుపాలని ఆయన కోరారు. ఫీజు రీ ఇంబర్సెంట్ కొంత విడుదల చేయాలని.. విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఎవరూ ఆపవద్దని వెంటనే కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని సీఎస్‌కు కేబినెట్ చెప్పింది. ఈ విషయాన్ని కళాశాలల యాజమాన్యాలకు వెంటనే చెప్పాలని చంద్రబాబు ఆదేశించారు. రెవిన్యూ సదస్సులు వలన ఎన్ని దరఖాస్తులు వచ్చాయని.. ఎన్ని పరిష్కారం అయ్యాయని సీఎం ప్రశ్నించగా.. రెవెన్యూ సదస్సుల్లో ఇప్పటివరకు 13వేల కు పైగా దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. సమస్యల కోసం అర్జీదారులు పదే పదే రాకూడదన్నారు. ఒకే సమస్యపై పదే పదే తిరగకుండా ఎంత త్వరగా పరిష్కారం చూపామన్నదే కీలకం కావాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# అమెరికాలో విజృంభిస్తున్న వైరస్ అధికారుల వార్నింగ్ బెల్స్

మొదటి పేజీ తరువాయి



ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వైరస్ వ్యాప్తిని అడ్డుకోవాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. యూఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ నుండి వచ్చిన కొత్త డేటా ప్రకారం, నోరో వైరస్ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. నవంబరు మొదటి వారంలో 69 కేసులు నమోదు కాగా, డిసెంబర్ తొలివారంలో ఈ సంఖ్య 91 కి పెరిగింది. వాంతులు , విరేచనాలకు కారణమయ్యే అంటువ్యాధి వైరస్ పెరుగుదలపై ఆరోగ్య అధికారులలో ఆందోళన మొదలైంది.

నోరో వైరస్ అంటే ఏమిటి?

నోరోవైరస్. దీన్నే కడుపు ఫ్లూ లేదా కడుపు బగ్ అని పిలుస్తారు. జీర్ణకోశానికి సోకే ఈ వ్యాధి వాంతులు, విరేచనాలు కలిగించి రోగులను డీహైడ్రేట్ చేసి మరిన్ని ఆరోగ్య సమస్యల బారిన పడేస్తుంది. వాంతులు , విరేచనాలతో మొదలై కడుపు లేదా ప్రేగులలో మంటకు దారితీస్తుంది. ఈ పరిస్థితిని అక్యూట్ గ్యాస్ట్రోఎంటెరిటిస్ అంటారు. చాలా మంది వ్యక్తులు 1-3 రోజుల్లో కోలుకుంటారు. కానీ వ్యాప్తి బాగా ఉంటుంది. నోరో వైరస్ సోకిన వారి నుంచీ ఇది నేరుగా సోకే అవకాశముంది. లక్షణాలు వైరస్ సోకిన సాధారణంగా 12 -48 గంటల తర్వాత కనిపిస్తాయి. అతిసారం, వాంతులు, వికారం, కడుపు నొప్పి, జ్వరం, తలనొప్పి బాడీ నొప్పులు ఉంటాయి. మూత్రం సరిగారాకపోవడం, నోరు పొడిబారడం, కళ్లు తిరగడం, అసాధారణమైన నిద్ర లేదా గందరగోళం లాంటి లక్షణాలుంటాయి. వైరస్ సోకిన రెండు రోజులపాటు తీవ్రత అధికంగా ఉంటుంది. తర్వాత తగ్గుముఖం పడుతుంది. నోరో వైరస్ ప్రధానంగా జీర్ణ కోశాన్ని ప్రభావితం చేస్తుంది. జీర్ణాశయం, తర్వాత కొనసాగింపుగా ఉండే పేగులపై అటాక్ చేస్తుంది. అందుకే ఇది సోకగానే కడుపులో మంట, వాంతి వచ్చేట్టు, కడుపులో తిప్పినట్టూ అవుతుంది. అనారోగ్యంతో ఉన్నవారు, పిల్లలు, సీనియర్ సిటిజన్స్‌లో ఈ కేసులు ఎక్కువగా కనిపిస్తాయి.

నివారణ, చికిత్స

నోరోవైరస్ అంటువ్యాధి కనుక ఈ వైరస్ వ్యాప్తికి పరిశుభ్రంగా ఉండటమే పెద్ద చికిత్స. ఆల్కహాల్ బేస్డ్ లిక్విడ్స్ కరోనా వైరస్‌ను చంపినట్టు నోరో వైరస్‌ను చంపలేవు. ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రంగా సబ్బు, నీటితో కడుక్కోవాలి. టాయిలెట్ యూజ్ చేసిన తర్వాత కూడా సబ్బుతో కాళ్లు, చేతులు శుభ్రం చేసుకోవాలి. క్లోరినేట్ చేసిన నీటిని వినియోగించుకోవాలి. ఎప్పటికప్పుడు ఉపరితలాలను శుభ్రం చేసుకోవాలి. పండ్లు, కూరగాయలను కడగాలి. బట్టలను కూడా వేడి నీటితో ఉతకడం మంచిది. కాచి చల్లార్చిన నీటినే తాగడానికి వినియోగించాలి. హైడ్రేటెడ్ గా ఉండేందుకు ఇంట్లోనే ఉండి, విశ్రాంతి తీసుకోవాలి. వ్యాధి తీవ్రతను బట్టి ఐవి ఫ్లూయిడ్స్ తీసుకోవాల్సి ఉంటుంది. చాలా మంది వ్యక్తులు తదుపరి చికిత్స తీసుకోవలసిన అవసరం లేకుండా కొన్ని రోజుల వ్యవధిలో కోలుకుంటారు.


# కొత్త సంవత్సరంలో రేవంత్ పొలిటికల్ క్లాస్

మొదటి పేజీ తరువాయి



మీరేమిటో తెలిసిన తర్వాత.. మీ పని తీరు అర్థం చేసుకున్న తర్వాత రెండోసారి గెలిపిస్తేనే గొప్ప విషయం. పెళ్లిళ్లు.. ఇతర కార్యక్రమాలకు వెళ్లి వస్తుండాలి. కార్యాకర్తలతో మమేకం కావాలి. మీరు ఈజీగా తీసుకుంటే ఫలితాలు వేరుగా ఉంటాయి" అంటూ సరదాగా మాట్లాడినట్లే మాట్లాడి.. ఏం చెప్పాలో ఆ విషయాన్ని సుత్తి లేకుండా సూటిగా చెప్పేసినట్లు సమాచారం. ఈ టైంలోనే చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను ఉద్దేశించి.. ఆయన ఎలా గెలుస్తున్నారో అడిగి తెలుసుకోవాలని మిగిలిన వారికి చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్.. "ప్రజలు ఒకసారి ప్రతికూల తీర్పు ఇచ్చిన తర్వాత అసలు రాజకీయం ఏమిటో అర్థమవుతుంది. కొత్త ఏడాదిలో ప్రజలకు మరింత చేరువ కావాలి. నేను కూడా పట్టుదలతో పని చేస్తాను. ఉదయం నుంచి మంత్రులకు.. పార్టీ నేతలకు తానే ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపా. ఎంపీలు.. ఎమ్మెల్యేలు కూడా మీ కోసం పని చేసే నేతలు.. కార్యకర్తలకు ఫోన్లు చేసి గ్రీటింగ్స్ చెప్పండి. వీలున్నప్పుడు వారితో మాట్లాడండి. స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కేడర్ ను కలుపుకొని ముందుకు వెళ్లండి. ప్రభుత్వం చేపట్టిన డెవలప్ మెంట్ ను.. సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి" అంటూ వివరించారు. మొత్తంగా కొత్త సంవత్సరం రోజున తన ప్రజాప్రతినిధులకు క్లాస్ తీసుకున్న సీఎం రేవంత్.. దాన్నో సరదా భేటీ అన్న ట్యాగ్ ను తగిలించటం చూస్తే.. ఆయన గడుసుదనం ఇట్టే అర్థమవుతుంది.

# చంద్రబాబు మాటలకు అర్థాలే వేరులే: అంబటి



గుంటూరు: చంద్రబాబు మాటలకు అర్థాలే వేరని.. ఆయన చెప్పేదొకటి చేసేదొకటి అంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఎద్దేవా చేశారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఓటుకు కోట్లు కేసులో అడ్డంగా దొరికిపోయాడు. అయినా నిజాయితీపరుడినని చెప్పుకుంటాడంటూ సెటైర్లు వేశారు "ఆరు నెలల్లో లక్ష 20 వేల కోట్ల రూపాయలు అప్పు చేశారు. చంద్రబాబు విశ్వాస ఘాతకుడు. అబద్ధాలు చెప్పడంలో దిట్ట. అభివృద్ధిని పట్టించుకోకుండా ఆరు మాసాలుగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. పేర్ని నాని కుటుంబంపై కక్ష సాధింపు చర్యలకు దిగారు. మీ కక్ష సాధింపు చర్యలకు భయపడం. అధికారం కోసం చంద్రబాబు ఎంతకైనా దిగజారుతారు" అని అంబటి దుయ్యబట్టారు. "నిప్పు లాంటి మనిషి అంటే తుప్పు లాంటి మనిషి అని అర్థం. ఎమ్మెల్యేను కొనడానికి చంద్రబాబు ప్రయత్నించిన విషయం అందరికి తెలిసిందే. అబద్దాలు చెప్పడంలో చంద్రబాబు కంటే గొప్ప నాయకుడు దేశంలోనే లేదు. విశ్వసనీయత గురించి మాట్లాడే హక్కు చంద్రబాబుకు లేదు. ఇచ్చిన హామీలను అమలు చేసే దాఖలాలు ఎక్కడైనా ఉందా?. సెకీ కేసులో ఏం లేదని తెలిసే చంద్రబాబు ఊరుకున్నారు. ఆరు మాసాల్లో కక్ష సాధింపు తప్పా అభివృద్ధి లేదు. ఐపీఎస్‌ల మీద కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. అధికారం కోసం ఎంతకైనా తెగించే వ్యక్తి చంద్రబాబు ..గోడౌన్‌లో బియ్యం పోతే డబ్బులు కట్టించుకోవచ్చు. క్రిమినల్ కేసులు పెట్టడం ఏంటీ?. పేర్ని నాని భార్యను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారించడం కక్ష సాధింపు కాదా..?. కక్ష సాధింపునకు భయపడే వ్యక్తులం కాదు. రెడ్‌బుక్‌లో పేర్లు రాసి అరెస్ట్ చేయడం కక్ష సాధింపు కాదా?. సెకి ఒప్పందం లడ్డూలా దొరికితే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్. ..చంద్రబాబు అబద్దాలన్నీ లెక్కిస్తే గిన్నీస్ బుక్ లో ఎక్కించవచ్చు. ధనవంతుడైన సీఎం చంద్రబాబు అని ఒక సంస్థ ప్రకటించింది. ఇది ఆయన అక్రమ సంపాదనకు నిదర్శనం. దేశంలో ఎక్కడా లేనంతగా ఎన్నికలను డబ్బుమయం చేసిన వ్యక్తి చంద్రబాబే" అని అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.

# అర్జున అవార్డు, ఖేల్ రత్న గ్రహీతలకు వైఎస్ జగన్ అభినందనలు



అర్జున అవార్డుకు ఎంపికైన జ్యోతి యర్రాజీకి వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తన ప్రతిభతో రాష్ట్రానికీ, దేశానికీ పేరు తెచ్చిన ఈ అథ్లెట్‌ను అభినందించారు. కఠిన శ్రమ, అంకితభావం, నిబద్ధత వల్లే జ్యోతి ఈస్థాయికి చేరుకుందని ప్రశంసలు కురిపించారు.

### జాతీయ స్థాయిలో రికార్డులు

ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్లు, 400 మీటర్ల హార్డిల్స్ విభాగంలో సరికొత్త బెంచ్ మార్కులు సృష్టిస్తున్న జ్యోతి యర్రాజీ క్రీడా నైపుణ్యాలను వైఎస్ జగన్ ఈ సందర్భంగా కొనియాడారు. విశాఖపట్నంలోని సాధారణ కుటుంబంలో జన్మించి.. జాతీయ స్థాయిలో రికార్డులు సాధించిన జ్యోతి దేశంలోని యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అదే విధంగా.. జ్యోతి యర్రాజీ భవిష్యత్తులోనూ తన విజయపరంపరను కొనసాగించాలని వైఎస్ జగన్ ఆకాంక్షించారు. ప్రపంచ వేదికపై సత్తా చాటి ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశానికి కీర్తిప్రతిష్టలు తీసుకురావాలని జ్యోతిని విష్ చేశారు.

### మొదటి భారత అథ్లెట్‌గా జ్యోతి రికార్డు

కాగా విశాఖ వాసి జ్యోతి యర్రాజీని ప్రతిష్టాత్మక క్రీడా పురస్కారం అర్జున్ అవార్డు వరించిన విషయం తెలిసిందే. కేంద్ర యువజన వ్యవహారాల, క్రీడామంత్రిత్వ శాఖ గురువారం ఇందుకు సంబంధించి గురువారం ప్రకటన విడుదల చేసింది. కాగా అథ్లెటిక్స్ విభాగంలో జ్యోతి కి అర్జున అవార్డు వచ్చింది. ఈ నెల 17 వ తేదీన రాష్ట్రపతి చేతుల మీదుగా జ్యోతి పురస్కారం అందుకోనుంది. ప్రపంచ విశ్వవిద్యాలయాల పోటీల్లో ఒక పతకం, జాతీయ పోటీల్లో పది పతకాలను జ్యోతి యర్రాజీ సొంతం చేసుకుంది. వరల్డ్ ర్యాంకింగ్స్ కోటాలో ప్యారిస్ ఒలింపిక్స్ బెర్త్ దక్కించుకున్న ఆమె..100 మీటర్ల హర్డిల్స్‌లో బరిలోకి దిగింది. ఒలింపిక్స్‌లో 100 మీటర్ల హర్డిల్స్‌లో పోటీపడిన మొదటి భారత అథ్లెట్‌గా ఆమె రికార్డులకెక్కింది.

### దీప్తి జీవాంజికి వైఎస్ జగన్ అభినందనలు

జ్యోతి యర్రాజీతో పాటు అర్జున అవార్డు గెలుచుకున్న తెలంగాణ పారా అథ్లెట్, వరంగల్‌కు చెందిన దీప్తి జీవాంజికి కూడా వైఎస్ జగన్ అభినందనలు తెలిపారు.

### ఖేల్‌రత్న అవార్డులకు ఎంపికైన వారికి శుభాకాంక్షలు

అదే విధంగా.. ఖేల్‌రత్న అవార్డులకు ఎంపికైన దొమ్మరాజు గుకేశ్(చెస్), మనూ భాకర్ (షూటింగ్), హర్మన్‌ప్రీత్ సింగ్(హాకీ), ప్రవీణ్ కుమార్(పారా అథ్లెట్)లను కూడా వైఎస్ జగన్ ఈ సందర్భంగా అభినందించారు. అసాధారణ విజయాలతో వీరంతా దేశం గర్వించేలా చేశారని... రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు, అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. భారతీయ క్రీడలను మరింత ఎత్తుకు తీసుకుని వెళ్లటంలో వీరి కృషి అభినందనీయమని వైఎస్ జగన్ ప్రశంసించారు.

# ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ భర్త కీర్తిశేషులు నీలం బాబురావు ఇటీవల అకాల మరణం చెందారు వారి పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి గురువారం గోపరాజు పల్లి బాబురావు కుటుంబ సభ్యులను సందర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మాజీ ఎంపీటీసీ నీలం లలితకు 5,000/ ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి చిల్లరి స్వామి, నలబోలు ధర్మేందర్, వలమల బిక్షపతి, నీలం నరేష్ నీలం సుమన్ కట్ట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## 19వ డివిజన్ బిజెపి, టీఆర్ఎస్ పార్టీ నాయకులను కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్)8ఇన్ క్లైన్ కాలనీ 19వ డివిజన్ చెందిన టిఆర్ఎస్ బిజెపి పార్టీకి చెందిన నాయకులు వార్డు సభ్యులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్



పార్టీలో చేరారు.19వ డివిజన్ కు చెందిన టిఆర్ఎస్ మరియు బిజెపి పార్టీకి చెందిన నాయకులు వార్డు సభ్యులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు 19 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి తిరుపతిరెడ్డి గారి ఆధ్వర్యంలో 100 మంది బిఆర్ఎస్ బిజెపి నుంచి కాంగ్రెస్ చేరారు గౌరవ రామగుండం శాసనసభ్యులు రాష్ట్ర గురు గారు వీళ్ళందర్నీ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంకు వచ్చిన ప్రజల బాధలు, సమస్యలు విని వాటికి పరిష్కారం చూపిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



గోదావరిఖనిటౌన్ రిపోర్టర్-సురేష్(శుభోదయం న్యూస్)గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా పాలన లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సమన్యాయం చేయాలనే ఉద్దేశ్యం తో ఏర్పడిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దానికి అనుగుణంగా రామగుండం ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో ఈ రోజు ప్రజలు అనేక సమస్యలను ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారి దృష్టికి తీసుకొని రాగ వెంటనే వారి సమస్యలను, వారు ఎదుర్కొంటున్నా అనేక ఇబ్బందులను సావధానంగా విని వారి సమస్యలను పరిష్కరించిప్రజా పాలన అంటే ఏవిధంగా ఉంటుంది అని నిరూపించారుఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు.తెలియజేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు ఇంకా మీకు గాని మీప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న క్యాంపు కార్యాలయం కు నేరుగా వచ్చి మీ సమస్యలుఈవిధంగాపరిష్కరించుకోవాలని సూచించారు.మీ వ్యక్తిగత సమస్యలే కాకుండా మీ ప్రాంత అభివృద్ధి కోసం ఎలాంటి కార్యక్రమాలు చేస్తే బాగుంటుంది, మీ ప్రాంత అభివృద్ధి కోసం మీరు పని చేయాలని వారికి సూచించారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం చంద్ర మధుసూదన్ రావు,పోలిబోయిన శ్రీకాంత్ యాదవ్



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండల పరిధిలోని కనియంపాడు గ్రామ నందు గురువారము గ్రామ రెవెన్యూ సదస్సు మండల తాసిల్దార్ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పోలిబోయిన శ్రీకాంత్ యాదవ్ లు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో సులభంగా భూ తగాదాలకు, రెవెన్యూ సమస్యలకు రెవెన్యూ అధికారుల ద్వారా పరిష్కారాలు దొరుకుతాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని వారు సూచించారు. తహశీల్దార్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు నిర్వహించిన భూ రీ సర్వే సదస్సులో రైతులు, మరియు గ్రామస్తులు పాల్గొని పొలాలకి సంబంధించి అర్జీలు అందజేయడం జరిగిందని అన్నారు. అలాగే వచ్చిన అర్జీలను పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ మండల ప్రదాన కార్యదర్శి పోలిబోయిన శ్రీకాంత్ యాదవ్, ముజ్జే లక్ష్మీ నారాయణ, ఆరికొండ వెంకటరత్నం,రైతులు, గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కార్పొరేషన్ 6వ డివిజన్ సప్తగిరి కాలనీ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ





రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,( (శుభోదయం న్యూస్) : రామగుండం కార్పొరేషన్ 6వ డివిజన్ సప్తగిరి కాలనీలో హలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యేచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి వర్షాకాలంలో తీవ్రమైన వానలు వస్తే ఈ ప్రాంతంలోని ప్రజలు ఇబ్బందులు పడేవారని అన్నారు. అయితే ఈ మారు అలాంటి సమస్య లేకుండాపూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు.డివిజన్లో కనీససదుపాయాలు రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, మంచినీటి అన్ని రకాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. వర్షాకాలంలో వచ్చే సమస్యలను ఈమారు అధిగమిస్తామని ప్రజలకు ధైర్యం చెప్పారు.అక్కడి ప్రజలను ఆత్మీయంగా కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్థానిక మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుసూచనలు,సలహాలతో ఈ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధిలోకి తీసుకువస్తామని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించడంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తామన్నారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కోట్లాది రూపాయల నిధులు తెప్పించి ఈ ప్రాంతాన్ని సుందరీకరణగా చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రజలు ఉన్నారు.

# ఉప సర్పంచ్ యాదాలకు

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పట్టణ ప్రముఖులు





ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు గ్రామ ఉపసర్పంచ్, ఆర్యవైశ్య ప్రముఖులు యాదాల వెంకట సాయి కిరణ్ కు పట్టణానికి చెందిన పలువురు వ్యాపారులు, రాజకీయనాయకులు, ఉపాద్యాయులు,పంచాయితీ సిబ్బంది పుష్ప గుచ్చాలు అందించి



శాలువాలతో,పూల దండలతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యాదాల మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం లో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని,సకాలం లో వర్షాలు పడి రైతాంగం సుభిక్షంగా ఉండాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు అన్నారు.తనకు వివిధ మాధ్యమాల ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు.

## టంగుటూరు ఎంఈఓ కార్యాలయంలో జరిగిన - పాఠశాల ప్రధానోపాధ్యాయుల చైర్మన్ ల ఒక్కరోజు శిక్షణా తరగతులు



టంగుటూరు మండల రిపోర్ట్ :- వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) : టంగుటూరు మండలం ఎంఈఓ కార్యాలయంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయుల విద్యా కమిటీ చైర్మన్ ల ఒక్కరోజు శిక్షణ తరగతులు గురువారం జరిగాయి. ఈ సందర్భంగా సంబంధిత రిసోర్స్ పర్సన్స్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల రెండు నెలల క్రితం జరిగిన ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎంపిక ప్రక్రియల్లో ఎటువంటి అవాంతరాలు లేకుండా, స్కూల్ యాజమాన్య కమిటీలు టంగుటూరు మండల స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో ఎంపికైన కమిటీ చైర్మన్లకు మరియు ప్రధానోపాధ్యాయులకు కమిటీ బాధ్యతలు గురించి చెప్పేందుకుగాను, స్కూల్ చైర్మన్లకు, ప్రధానోపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని మండల స్థాయిలో మండల రిసోర్సింగ్ సెంటర్ నందు గురువారం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణలో భాగంగా కమిటీ సభ్యులు స్కూల్లో చదువుతున్న విద్యార్థుల ప్రగతిని గురించి, మౌలిక వసతులు, త్రాగునీటి సౌకర్యం, పాఠశాల పరిశుభ్రత ప్రధానంగా



ప్రభుత్వం నుండి వివిధ పాఠశాలలకు నిధులు విడుదలైనప్పుడు, వాటి వినియోగం గురించి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలకు వచ్చిన నిధులను చైర్మన్ మరియు హెడ్మాస్టర్ జాయింట్ అకౌంట్ ద్వారా ఖర్చు చేయటం జరుగుతుందని అన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో ప్రతిరోజు పిల్లలకు భోజనంలో వడ్డిస్తున్న మెనూ రకాల గురించి మరియు విద్యార్థులు భోజనం చేసే స్థలంలో పాటించవలసిన పరిశుభ్రత, పర్యవేక్షణ గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్వహణ, పర్యవేక్షణ గురించి సమగ్

# బడిలోనే బంగారు బాల్యం

## అంగన్వాడి సూపర్వైజర్ గోల్ల పద్మజ డాక్టర్ షేక్ నాయబ్ రసూల్





ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): బడిలోనే బంగారు బాల్యం ఉంటుందని అంగన్వాడి సూపర్వైజర్ గోళ్ళ పద్మజ అన్నారు.బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా గురువారం వడ్డే పాలెం మండల ప్రాథమిక పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జమ్ముల శ్రీనివాసులు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించినారు. ఐసిడిఎస్, స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో బంగారు బాల్యం - బంగారు ప్రకాశం పై కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ గోళ్ల పద్మజ, స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ లు మాట్లాడుతూ విద్యా హక్కు, నాణ్యమైన విద్యను పొందడం బాలల హక్కు అన్నారు. లింగ అసమానత్వం, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు మొదలగు వాటి వలన బంగారు బాల్యం కుంటుపడుతుందని విద్యార్థులకు, అవగాహన కల్పించారు. బడి వీడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని అప్పుడే బంగారు బాల్యం - బంగారు ప్రకాశం ను సాధించుకోగలుగుతామని తెలిపారు.జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా ఆదేశాల మేరకు బాల్య వివాహ రహిత ప్రకాశం సాధనలో అందరూ సహకరించాలని కోరారు.బాలల హెల్ప్ లైన్ నెంబర్ 1098,పోలీస్ 100, వన్ నేషన్ వన్ నెంబర్ 112 పై అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలను చరవాణి నుండి దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయురాలు అరుణకుమారి, అంగన్వాడి కార్యకర్త లు రమీజా ,అమల,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కిష్టారెడ్డిపేటలో పెన్షన్ల కోసం వృద్ధులు పడిగాపులు

## గత మూడు నెలలుగా పంచాయతీ విద్యుత్ బకాయిలు చెల్లించని వైనం మున్సిపాలిటీలో విలీనమైన తర్వాత ఈ బాధలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి



అమీన్పూర్, (శుభోదయం న్యూస్): అమీన్పూర్ మున్సిపాలిటీ కిష్టారెడ్డిపేట్ గ్రామ పరిధిలోని గత మూడు నెలలుగా పంచాయతీ విద్యుత్ బకాయిలు చెల్లించని వైనం, పంచాయతీ కార్యదర్శి మున్సిపల్ కమిషనర్ కి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. స్థానికుల వివరణ కొరకు మున్సిపల్ వ్యవస్థలో గత మూడు నెలలుగా వృద్ధులు వికలాంగులు వితంతువులు రోజు గంటల తరబడి ఎండలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఉసురు తీసుకుంటున్నారు. మున్సిపాలిటీ అధికారులను సంప్రదించగా విద్యుత్ బకాయిలు అంటూ ఇంటర్నెట్ సమస్యలంటూ స్థానికులకు చెప్పుకొస్తున్నారు. గ్రామస్తుల సమాచారం మేరకు వివిధ గ్రామాలకు ప్రతి నెల తేదీల ప్రకారం వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ అందుతుంది. కానీ మా యొక్క గ్రామానికి మున్సిపాలిటీలో విలీనమైన తర్వాత మా గ్రామాన్ని పట్టించుకునే నాయకులే లేరంటూ ఆరోపిస్తున్నారు. ఈ




కార్యక్రమంలో స్థానిక యువ నాయకుడు దొంతి పెంటేష్ చొరవ తీసుకొని పంచాయతీ కార్యాలయం యొక్క విద్యుత్ బకాయిలు చెల్లిస్తానంటూ వెంటనే వృద్ధులకు వికలాంగులకు వెంటనే అధికారులతో మాట్లాడి పెన్షన్లు ప్రతినెల వచ్చేలా చూస్తానని వెళ్ళడించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఉగ్రకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఏఎంసీ చైర్మన్ యారవ



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర, యారవ లు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో కనిగిరి నియోజకవర్గ ప్రజలు పాడిపంటలతో, పశుసంపదతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని భగవంతుని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని యారవ శ్రీనివాసులతో కలిసి పామూరు టిడిపి నాయకులు డాక్టర్ ఉగ్ర కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ రఫీ, పిడుగు శ్రీనివాసులు, వాయునేని రాఘవ, గోళ్ళ వెంకటేశ్వర్లు, కావేరి రసూల్, వినోద్, సుభాని, గుత్తి మహేష్, శేషం మోషే, రాచూరి ఏలియా తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ ప్లాన్ రోడ్ల అమలకు సహకరించి మధురవాడ అభివృద్ధికి తోడ్పడండి

### 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత.



మధురవాడ, (శుభోదయం న్యూస్): భీమిలి నియోజకవర్గం సమీక్ష సమావేశంలో భీమిలి శాసనసభ్యులు గంటా సమక్షంలో జీవీఎంసీ కమిషనర్ పి సంపత్ కుమార్ కు వినతి పత్రాన్ని అందించారు.ముఖ్యంగా నగరంపాలెం మాస్ ప్లాన్ రోడ్ త్వరితగతిన పూర్తి చెయ్యాలని, వర్షం పడితే మధురవాడ ఫ్లైఓవర్ దగ్గర నీటి నిల్వ సమస్య వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆసమస్యకు సత్వరమే పరిష్కారం చూపాలని, జీవీఎంసీ జోన్-2 పరిధిలో గల చెరువులలో 5వ వార్డుకు చెందిన సర్వే నెంబర్ 61లోని బొట్టవానిపాలెం వెంపల చెరువు



మరియు సర్వే నెంబర్ 65లోని నగరంపాలెం రాళ్ల చెరువులు ఒకప్పుడు ప్రజలకు మరియు పంట పొలాలకు స్వచ్ఛమైన నీరు అందించేవి.కానీ ఎన్నో ఏళ్లుగా పునరుద్ధరణకు నోచుకోకపోవడం వలన నీటి సామర్థ్యం తగ్గిపోయి కళావిహీనంగా మారాయి. మరియు దీర్ఘకాలిక సమస్యలైనా రాజీవ్ గృహకల్ప, జే.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం. కాలనీలలో దశాబ్దాలుగా ఉన్నటువంటి యూజీడి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని,మారికవలస నుండి ఓజోన్ వ్యాలీ కాలనీకి వెళ్లే రహదారి అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని,తుఫాన్ విపత్తుల నుండి రక్షణకు కొండవాలు ప్రాంతాల్లో రక్షణగోడ నిర్మించమని,శారదానగర్ కాలనీ కొండ ఎగువ భాగంలో వాటర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించాలని తదితర అంశాలపై సమీక్ష సమావేశంలో భీమిలి శాసనసభ్యులు గంటా సమక్షంలో జీవీఎంసీ కమిషనర్ పి సంపత్ కుమార్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈసమస్యపై శాశ్వత పరిష్కారాన్ని చూపాలని కార్పొరేటర్ కోరారు.

## పాఠశాల యాజమాన్య కమిటీలకు శిక్షణ




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): సింగరాయకొండ మండలం స్థానికప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మండల విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్య కమిటీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడమైనది.ఈ సందర్భంగా ఎం. ఈ. ఓ. ఆవుల శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలల యాజమాన్య కమిటీలు పాఠశాలల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రజల భాగస్వామ్యంతో పాఠశాలల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం అని అందుకొరకే పాఠశాల యాజమాన్యకమిటీలను బలోపేతం చేయడానికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. రిసోర్స్ పర్సన్ అగ్రిబోయిన రాంబాబు మాట్లాడుతూ జిల్లా స్థాయి శిక్షణ ముగించుకొని మండల స్థాయిలో కమిటీల ఎన్నిక, విధులు, భాధ్యతలు, అభివృద్ధి ప్రణాళికలు, ప్రజల భాగస్వామ్యం, మౌలిక వసతులు,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్, విద్యాంజలి వంటి ప్రభుత్వం అమలుజేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు గురించి ఈ శిక్షణలో తెలియజేసామన్నారు. 4వ తేదీ శనివారం పాఠశాల స్థాయిలో కమిటీ సభ్యులు అందరికి శిక్షణ పూర్తవుతుందని తెలియజేసారు.శిక్షణలో మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కమిటీల చైర్మన్లు, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్స్ ప్రసాద్, పద్మజ,సి. ఆర్. పి లు వంశీ, ప్రమీల, లలిత , రిసోర్స్ పర్సన్స్ అంబటి బ్రహ్మయ్య, రమణారెడ్డి పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన బోరుమోటర్ ప్రారంభోత్సవం



గుమ్మడిదల (శుభోదయం న్యూస్) : గుమ్మడిదల మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి బుధవారం నాడు బోరు డ్రిల్లింగ్ చేయగా సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం నాడు ఉదయం నూతన బోర్ మోటర్ ప్రారంభించినారు.బోర్ మోటర్ ను మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మొగులయ్య, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సత్యనారాయణ, వాసు దేవ రెడ్డి,సూర్యనారాయణ, ఆంజనేయులు యాదవ్,కరుణాకర్ గౌడ్, జైపాల్ రెడ్డి,రాంరెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సావిత్రీబాయి పూలే గారి దీర్ఘ దృష్టి ఆలోచనలు





హైదరాబాద్, (శుభోదయం న్యూస్): ప్రతి సంవత్సరం మనమందరం జనవరి 3 నాడు భారతదేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రీబాయి పూలే జన్మదినోత్సవం జరుపుకుంటాము. అదేవిధంగా ఈ రోజు మనము ఆ ప్రథమా మహిళా ఉపాధ్యాయరాలు యొక్క దీర్ఘ దృష్టి ఆలోచనలు ఈ రోజు మన మీద ఎంతో ప్రభావం చూపుతున్నాయో మనము ఒక్కసారి చుద్దాము.సావిత్రీబాయి పూలే భారతదేశ చరిత్రలో ఒక ప్రథమ మహిళా శిక్షణాదారు మరియు సామాజిక మార్పు కర్తని అనటం ఎటువంటి సందేహం లేదు ఆమె జీవితమంతా మహిళా సమానత్వం, దళితుల విద్య మరియు సామాజిక సవరణ కోసం వెళ్లబుచ్చారు. ఆమె యొక్క ఆలోచనలు మరియు పనితీరులు అప్పటి నుండి ఈ రోజు వరకు సమాజానికి విప్లవాత్మకంగా నిలిచాయి.

### విద్యకు ప్రాధాన్యత:

మనమందరం అంటూవుంటాం విద్య లేని వాడు వింత పశువుని ఆంటాం. మరి శ్రీమతి సావిత్రీబాయి పూలేగారు ఆ రోజులోనే విద్య గురుంచి దురుదృష్టి తో ఆలోచించారో ఒకసారి తెలుసుకుందాము. ఆమె ఆశయాల్లో అత్యంత ముఖ్యమైనది విద్య. విద్య సాధన ప్రతి వ్యక్తి జీవితానికి మూలస్తంభం లాంటిది. అప్పటి సమాజంలో మహిళలకు విద్యను నిరాకరించే పరిస్థితుల్లో, సావిత్రీబాయి తన భర్త జ్యోతిరావు పూలే సహాయంతో తొలి బాలికా పాఠశాలను ప్రారంభించారు. మహిళా హక్కుల పరిరక్షణ : మహిళలకు , పురుషలతో పాటు సమాన హక్కులు వుండాలిని ఆమె ఆలోచించారు. ఆందువలనే ఆమె మహిళల హక్కులపై దృష్టి సారించారు. ఆమె అమ్మాయిల పెళ్లి వయసును పెంచడం, బాల్య వివాహాలను నిరోధించడం, మరియు విధవ మహిళల సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేశారు. ఆమె దళితుల మరియు బాధితుల జీవితాలను మెరుగుపరచడంలో విశేష పాత్ర పోషించారు.

### సామాజిక అసమానతలపై పోరాటం :

సావిత్రీబాయి ప్రతి రకమైన అసమానతలను ఎదుర్కొన్న వ్యక్తి. ఆమె కేవలం మహిళల హక్కులకే కాకుండా, దళితులు మరియు ఇతర వెనుకబడిన వర్గాల హక్కుల కోసం కూడా పోరాడారు. ఆమె స్థాపించిన 'సత్యశోధక సమాజం' ద్వారా సామాజిక భేదాలకు వ్యతిరేకంగా తన కంఠం విప్పారు.

### రోగ నిరోధక సేవలు :

సావిత్రీబాయి జీవితంలోని చివరి దశలో కూడా ఆమె సేవా దృక్పథాన్ని చూపించారు. మహమ్మారి వ్యాప్తి సమయంలో రోగులకు సహాయంగా పనిచేస్తూ, తుదకు తన ప్రాణాలను కూడా అర్పించారు.

### స్త్రీశక్తి పునర్నిర్మాణం :

స్త్రీలను శక్తివంతం చేయడం సావిత్రీబాయి ప్రధాన లక్ష్యంగా ఉంచారు. ఆమె రచనలు, ఉపన్యాసాలు, మరియు సామాజిక కార్యక్రమాల ద్వారా మహిళలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించారు. ముగింపు గా సావిత్రీబాయి పూలే యొక్క దీర్ఘ దృష్టి ఆలోచనలు మన కాలానికి అద్భుతమైన మార్గదర్శకంగా నిలిచాయి. ఆమె ఆదర్శాలు కేవలం ఒక వ్యక్తిగత వ్యక్తి గొప్పతనానికే పరిమితం కాకుండా, భారతదేశ సామాజిక న్యాయం, సమానత్వం, మరియు సవరణకు నాంది పలికాయి. ఆమె ఏమి పెద్ద గా చదువుకోలేదు కానీ ఆమెకు విద్య యొక్క గొప్పదనం తెలుసు. విద్య వల్ల సమాజానికి ఎంతో అవసరం ఆమెకు తెలుసు. సావిత్రీబాయి పూలే గారి జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి ప్రదాత మరియు పుణేలో గల ఒక విశ్వవిద్యాలయానికి ఆమె పేరు పెట్టేరంటే ఆమె యొక్క గొప్పదనం మనము తెలుసుకోవచ్చు.

(వ్యాసకర్త : డాక్టర్ జీఎన్ఆర్ ప్రసాద్, సిబిఐటి-హైదరాబాద్)

# పోరాట యోధుడు కామ్రేడ్ ఏబీ బర్ధన్

### బర్ధన్ ఆశయ బాటలో నడవాలి

### సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కే. కనకరాజ్





గోదావరిఖనిటౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) పోరాట యోధుడు కామ్రేడ్ బర్ధన్ ఆశయ సాధనలో ముందు సాగాలని సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కే కనకరాజ్ అన్నారు. గురువారం స్థానిక భాస్కరరావు భవన్లో కామ్రేడ్ ఏబి బర్ధన్ తొమ్మిదవ వర్ధంతిని

సిపిఐ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గొసిక మోహన్,జిల్లా మాజీ కార్యదర్శి కామ్రేడ్ గౌతం గోవర్ధన్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డి ఎల్లా గౌడ్ లు బర్ధన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూసెప్టెంబరు 25 1924 న బ్రిటిష్ ఇండియాలోని బెంగాల్ ప్రెసిడెన్సీకి చెందిన బరిసాల్ లో జన్మించిన బర్ధన్ తన 15వ యేట నుండి కమ్యూనిస్టు భావాలను కలిగియుండి నాగపూర్ వెళ్ళారనీ తెలిపారు. ఆయన 1940 లో నాగపూర్ విశ్వవిద్యాలయం లోని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్లో చేరారనీ,ఆ కాలంలో నిషేదింపబడిన కమ్యూనిస్టు పార్టీ




ఆఫ్ ఇండియా లో అదే సంవత్సరం చేరారనీ ఆయన నాగపూర్ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘ అధ్యక్షునిగా కూడా వ్యవహరించారనీ అలాగే.ఆర్థికశాస్త్రం, న్యాయశాస్త్రాలలో పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీలను కూడా పొందారని తెలిపారు.ఆ తర్వాత కార్మిక నేతగా పలు ఉద్యమాలు చేపట్టి 20 సార్లు అరెస్టయ్యారనీ నాలుగేళ్లకుపైగా జైలు జీవితం గడిపారనీ తెలిపారు. ఆ తరువాత ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి, 1957లో మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో నాగ్‌పుర్ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారన్న రు. సీపీఐ అనుబంధ కార్మిక సంఘమైన ఏఐటీయూసీకి అధ్యక్షునిగానూ పనిచేశారనీ తెలిపారు.. 1969, 1980 సాధారణ ఎన్నికల్లో నాగ్‌పుర్ నుంచి లోక్‌సభకు పోటీచేసి ఓడిపోయారనీ. 1990లో దేశ రాజకీయాల్లో ప్రవేశించి, సీపీఐ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా 1996లో యూపీఏ1 సంకీర్ణ ప్రభుత్వంలో సీపీఐ చేరడంలో బర్ధన్ కీలక పాత్ర పోషించారనీ అప్పటివరకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఇంద్రజిత్ గుప్త హోంమంత్రి కావడంతో, బర్ధన్ ప్రధాన కార్యదర్శి అయ్యారన్నారు. 2012 మార్చి వరకూ ఆయన ఆ పదవిలోనే కొనసాగారన్నారు. ఆ తర్వాత పార్టీ శ్రేణులకు ఆయన తన విలువైన సూచనలిస్తూ వచ్చారు . కాంగ్రెస్, భాజపాయేతర పక్షాలను థర్డ్ ఫ్రంట్ పేరుతో ఒక్క తాటిపైకి తీసుకురావడంలో బర్ధన్ విశేషంగా కృషి చేశారనీ,అలాగేసంకీర్ణ శకంలో కీలక పాత్ర1957లో ఎన్నికల రాజకీయాల్లోకి ప్రవేశించిన బర్ధన్.. అదే ఏడాది మహారాష్ట్ర శాసనసభకు నాగ్‌పూర్ నుంచి పోటీచేసి ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారనీ తెలిపారు. ఆ తర్వాత 1967, 1980 సంవత్సరాల్లో విదర్భ నుంచి పార్లమెంటుకు పోటీ చేసినాగెలుపొందలేకపోయారన్నారు. 1990ల్లో ఢిల్లీ రాజకీయాల్లోకి వచ్చిన బర్ధన్.. పార్టీ ఉప ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారని. 1996లో పార్టీ ప్రధాన కార్యదర్శిగా.. ఇంద్రజిత్‌గుప్తా నుంచి బాధ్యతలు చేపట్టి ఆ ఏడాది కేంద్రంలో కాంగ్రెసేతర, బీజేపీయేతర మూడో కూటమితో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటులో.. సీపీఎం కురువృద్ధుడు హరికిషన్‌సింగ్‌సూర్జిత్‌తో కలిసి, బర్ధన్ కీలక పాత్ర పోషించారని తెలిపారు.ఆ ప్రభుత్వంలో సీపీఐ చేరటంలోనూ బర్ధన్ పాత్ర కీలకమైనదనీ అన్నారు. ఆ సర్కారులో ఇంద్రజిత్‌గుప్తా కేంద్ర హోంమంత్రిగా బాధ్యతలు చేపట్టారని. అనంతర కాలంలో కాంగ్రెస్ సారథ్యంలోని యూపీఏ-1 ప్రభుత్వం ఏర్పడటంలోనూ దానికి వెలుపలి నుంచి మద్దతు ఇవ్వటం ద్వారా సూర్జిత్, బర్ధన్‌లు కీలక పాత్ర పోషించారనీ.పదహారేళ్ల పాటు వరుసగా నాలుగుపర్యాయాలు పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగిన బర్ధన్.. 2012లో ఆ పదవి నుంచి వైదొలిగి ఆ తర్వాత కూడా పార్టీ సభ్యులకు మార్గదర్శనం కొనసాగించారనీ వారన్నారు.ఢిల్లీలోని సీపీఐ ప్రధాన కార్యాలయంలో నివసిస్తున్న బర్ధన్ కు బ్రెయిన్ స్ట్రోక్ రావడం తో 2016 జనవరి 2 న మరణించారని తెలిపారు.నిరాడంబర జీవితాన్ని అనుభవించిన కామ్రేడ్ బర్ధన్ మనందరికీ ఆదర్శనీయుడని ఆయన ఆశయ సాధనలో ముందు కు సాగాలని వారన్నారు. ఈ వర్ధంతి సభలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి కామ్రేడ్ తాళ్ల పెల్లి మల్లయ్య,మడికొండ ఓదెమ్మ, బి.కనకయ్య,మార్కపురి సూర్య, టి.రమేష్ కుమార్,ఎం ఎ గౌస్, సిరిసిల్ల మల్లేష్,జైపాల్ రెడ్డి, కల్వల జగన్,రాజేశ్వరరావు, గాంగారపు చంద్రయ్య, లక్ష్మి నారాయణ,రేణుక,భాగ్య ,కొత్తూరు రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్ ఐఈఈఈ ప్రారంభోత్సవ కార్యక్రమం




హైదరాబాద్, (శుభోదయం న్యూస్): సిబిఐటి లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం ఈ నెల్ 3వ తేదీనాడు తన క్యాంపస్‌లో ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ ధ్వారా మన సమాజంపైన సాంకేతికత యూక ప్రభావాలపై స్టూడెంట్ చాప్టర్ ని ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఐఈఈఈ ఎస్ఐటీ అధ్యక్షుడు శ్రీ మూర్తి పోలోవరపు, ఐఈఈఈ ఎస్ఎస్ఐటీ ఉపాధ్యక్షురాలు (సభ్యత్వం) డాక్టర్ రమలత మరిముత్తు వస్తున్నారని ఈ చాప్టర్ కన్వీనర్, ఐటీ విభాగం అధిపతి డాక్టర్ ఎం. వేణు గోపాలాచారి తెలిపారు. ఈ అధ్యాయం యొక్క అధ్యాపక సమన్వయకర్తలు డా. జి. సాగర్, డా. వి. ప్రశాంతి, శ్రీమతి పి కిరణ్మయి మరియు విద్యార్థి కోఆర్డినేటర్లు ఎన్. పునీత్ శర్మ, వై. సాయి శ్రీష మరియు జె. దిశ ప్రారంభోత్సవానికి అధ్యాపకులు మరియు విద్యార్థులందరినీ ఆహ్వానిస్తున్నారు.

## సింగరేణి భవన్ లో నూతన సంవత్సర వేడుకలు

### తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండల చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్



గోదావరిఖనిటౌన్ రిపోర్టర్- సురేష్ (శుభోదయం న్యూస్) : హైదరాబాదులోని సింగరేణి భవన్ లో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర వేడుకల కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్ గారు ఈ సందర్భంగా వారు సంస్థ సీఎం ఎండి శ్రీ బలరాం నాయక్ గారికి పుష్పగుచ్ఛమిచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు అలాగే సింగరేణి వ్యాప్తంగా ఉన్న కార్మికులు, ఉద్యోగులు ,అధికారులు యూనియన్ నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు .



## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన
### కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ ఇన్చార్జ్ ఆదం సంతోష్ కుమార్



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్):రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి ని సికింద్రాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేసిన అభ్యర్థి సికింద్రాబాద్ ఇన్చార్జ్ సంతోష్ కుమార్ , తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ మాజీ ఉపాధ్యక్షులు ఆదం సృ జన్ కుమార్ లు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ ఆదం సంతోష్ కుమార్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన.
### కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ నాయకులు దొమ్మాటి శివకుమార్



తెలంగాణ స్టేట్ బ్యూరో, డి.శివకుమార్, ( శుభోదయం న్యూస్): సికింద్రాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేసిన అభ్యర్థి సికింద్రాబాద్ ఇన్చార్జ్ సంతోష్ కుమార్ ని , సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొమ్మాటి శివకుమార్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అలాగే రాబోయే రోజుల్లో ఉన్నత పదవుల్లో చూడాలని కోరుకున్నారు.

## ఎస్సీ.. ఎస్టీల ఇళ్లపై సౌర విద్యుత్ వెలుగులు



రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వ కీలక నిర్ణయంతో ఎస్సీ ఎస్టీల ఇళ్లపై సౌర విద్యుత్ వెలుగులు విరజిమ్మనున్నాయి. పీఎం సూర్యఘర్ పథకం కింద లబ్ధిదారుల ఇళ్లపై 3 కిలోవాట్ల విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటును ఎస్సీ ఎస్టీలకు అనుసంధానించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో పథకం అమలుపై దృష్టి సారించిన క్రమంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది. గురువారం మండల కేంద్రమైన రెంటచింతల లోని ఆంథోని కాలనీ, అంబేద్కర్ కాలనీ,పలు ఎస్సీ ఎస్టీ కాలనీల్లో విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ షేక్ మస్తాన్ వలి సూర్యఘర్ పథకంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం అమలు ద్వారా గృహ వినియోగదారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుందన్నారు. సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులు తగ్గించుకోవచ్చన్నారు. ఇంటి కప్పుపై కనీసం 10 చ.మీటర్లు లేదా 100 చ. అడుగుల స్థలంలో ఒక కిలో వాట్ సామర్థ్యం ఉన్న సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఈ పథకం కింద రాయితీపై సోలార్ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో భాగంగా ఇంటి పైకప్పు నుంచే అవసరాలకు వినియోగించుకునేలా విద్యుత్తు ఉత్పత్తిగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయన్నారు. ఇందుకుగాను పేద, మధ్యతరగతి కుటుంబాలకు కిలోవాట్ కెపాసిటీ బట్టి రూ. 30 వేల నుంచి రూ. 78 వేల వరకు పథకం ద్వారా రాయితీ అందిస్తుండగా, ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు 100% రాయితీపై ఉచితంగా సౌరఫలకాలను ప్రభుత్వం అందజేస్తోందన్నారు. పర్యావరణానికి హాని చేయని సౌర శక్తి వాడకాన్ని ప్రజలంతా అలవాటు చేసుకుని సూర్యఘర్ పథకం ద్వారా అధిక రాయితీతో చాలా తక్కువ పెట్టుబడితో ఉచితంగా సౌర విద్యుత్తు పొందవచ్చన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని భావితరాలకు ఆరోగ్యకర వాతావరణాన్ని వారసత్వ సంపదగా అందిద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పథకం దరఖాస్తు ప్రక్రియకు సంబంధించి ఫారాలను వినియోగదారులకు అందజేశారు.సదస్సులో లైన్ ఇన్ స్పెక్టర్ శ్రీరామదాసు శ్రీనివాసాచారి, లైన్ మెన్ ఎస్ వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ ఎం వెంకటేశ్వర్లు, ఎల్ ఎం లు ఎం శ్రీనివాసరావు, వి సుదర్శన్, సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరంతరం పేదల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తున్న సిపిఐ పార్టీని ప్రజలు ఆదరించాలి......
### విజయనగరం జిల్లా సిపిఐ కార్యదర్శి ఒమ్మి రమణ



విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన.శ్రీనివాస్...(శుభోదయం న్యూస్):బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు చేస్తు ప్రజలకు అండగా నిలబడుతున్న భారత కమ్యూనిస్టు %జూ×% పార్టీని ప్రజలు ఆదరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ ప్రజలను కోరారు. గురువారం బొబ్బిలి పట్టణంలో సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను వివిధ షాపులకు అంటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు కార్మికులకు కర్షకులకు అండగా ఉంటూ అనేక పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించిన ఘనత %జూ×% పార్టీకే ఉందని అన్నారు. బ్రిటిష్ పాలకుల నిర్బంధాలకు నిరంకు సత్వానికి వ్యతిరేకంగా ఎంతోమంది కమ్యూనిస్టులు ధన. ప్రాణాలను తృణప్రాయంగా పెట్టారని తెలియజేశారు. భవిష్యత్తులో సిపిఐ పార్టీ చేసే ప్రజాపోరాటాలకు ప్రజలు అండగా నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న. మునకాల శ్రీనివాస్. సిపిఐ పట్టణ నాయకులు పొడుగు అశోక్. పాలూరి కృష్ణ. వై శ్రీను. అప్పారావు పాల్గొన్నారు.

## మునిసిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి మరియు డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారితో కలిసి స్థానిక జండా వీధి వద్ద నిర్మాణ దశలో ఉన్న గ్రంథాలయ పనులను పరిశీలించిన బొబ్బిలి నియోజకవర్గ శాసనసభ్యులు బేబీ నాయన...



విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన శ్రీనివాస్...(శుభోదయం న్యూస్):తదుపరి శాసనసభ్యులు మాట్లాడుతూ రానున్న పోటీ పరీక్షల దృష్ట్యా విద్యార్థులకు మరియు నిరుద్యోగులకు ఎటువంటి ఆటంకం



కలుగకుండా త్వరితగతిన లైబ్రరీని అందుబాటులోకి తీసుకురావాలని తెలియజేస్తూ ఇంకనూ చేపట్టవలసిన పనులను వెంటనే పూర్తి చేయాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారికి ఆదేశించారు.

## పువ్వాడి, బొల్లాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మన్నం రమణయ్య



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



తెలిపిన పామూరు మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో పామూరు మండల ప్రజలు పాడిపంటలతో, పశుసంపదతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని భగవంతుని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాసులు, కందిమల్ల రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## యారవకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మన్నం రమణయ్య



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పామూరు మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో పామూరు మండల ప్రజలు పాడిపంటలతో, పశుసంపదతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని భగవంతుని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కందిమల్ల రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ కిషోర్ బాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నోస్సం



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): పామూరు సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి, ఫోటో అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టిడిపి సీనియర్ నాయకులు నోస్సం నాగేంద్ర చారి. ఈ కార్యక్రమంలో బైరెడ్డి జయరాంరెడ్డి, సుఖేష్ , ఎన్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరిచోట్ల "పొలం పంపిస్తుంది" కార్యక్రమం!



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- మండల పరిధిలోని జమ్ములపాలెం కా కుటూరివారిపాలెం గ్రామంల్లో గురువారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తుంది' సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సబ్ డివిజనల్ వ్యవసాయ సంచాలకులు బి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ - పంట నమోదు చేసుకోవాలని మట్టి పరీక్షల ఆధారంగా రసాయన ఎరువులు వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీమతి జి స్వర్ణలత విస్తరణ అధికారి సిహెచ్ నాగ శ్రీనివాసరావు సహాయకులు శ్రీమతి ప్రావీణ్యం ఇరు గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

## హుదా సేవలు అభినందనీయం డి.ఎస్.పి, పి. శ్రీనివాసరావు...




విజయనగరం,జిల్లా ప్రతినిధి, బొద్దాన. శ్రీనివాస్...(శుభోదయం న్యూస్): శీతాకాలం సందర్భంగా కులమతాలకతీతంగా చేపట్టిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సబ్ డివిజనల్ పోలీస్ అధికారి వి శ్రీనివాసరావు హాజరయ్యారు. స్వచ్ఛంద సేవా సంస్థలు మానవత్వంతో చేసే ఇలాంటి మంచి




కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి పి శ్రీనివాసరావు గారిని హుదా సభ్యులు జ్ఞాపికను అందించి ఘనంగా సత్కరించడం జరిగింది. కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జే సి రాజు , ముస్లిం పెద్దలందరూ పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ డివి, సరాబు లకు నూతన శుభాకాంక్షలు తెలిపిన అద్దంకి నాగరాజు




ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్ ):సూర్యచంద్ర సేవా సంస్థ అధ్యక్షులు, పామూరు మాజీ సర్పంచ్ డివి మనోహర్, శుభోదయం న్యూస్ ప్రకాశం జిల్లా బ్యూరో చంద్ర లను స్థానిక పద్మావతి అతిథి గృహమునందు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అద్దంకి నాగరాజు. ఈ కార్యక్రమంలో పలువురు నాగరాజు మిత్రులు పాల్గొన్నారు

# సింగరేణి రామగుండం ఏరియా1 ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా శిక్షణ తరగతులు ప్రారంభించిన రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ మరియు అర్.జి.1 జిఎం శ్రీ లలిత్ కుమార్



రామగుండం మండలం రిపోర్టర్–తిరుపతి,(శుభోదయం న్యూస్) సింగరేణి ఏరియా 1 ఆధ్వర్యంలో తిలక్ నగర్ సెంటర్ డౌన్ లో ఉన్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ఎంఎస్ ఎంఈ ఆధ్వర్యంలో కంప్యూటర్, డి.టీ.పి శిక్షణ తరగతులు ప్రారంభించిన రామగుండం శాసన సభ్యులు గౌ శ్రీ రాజ్ ఠాకూర్ మఖన్ సింగ్ గారు మరియు అర్.జి.1 జిఎం శ్రీ లలిత్ కుమార్ గార్ల చేతుల మీదుగాప్రారంభించటం జరిగింది. ఈ కోర్సులో 25 మందికి 45 రోజుల పాటునిర్వహించబడుతుందని తెలిపారు.అదే విధంగా తిలక్ నగర్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ముందువున్న లో సింగరేణి వారి ఆధ్వర్యంలో నూతన పార్క్ కోసం ఏర్పాటు చేసిన స్థలం లో ముఖ్య అతిథితుల ఏం.ఎల్. ఏ గారి చేతుల మీదుగా మొక్కలను నాటటం జరిగింది.సింగరేణి సంస్థ ఎంతో పేరు ప్రఖ్యాతలు సాధించి తెలంగాణ రాష్ట్రంలోనే ఒక గొప్ప ప్రభుత్వ రంగ సంస్థగా వెలుగొందుతుంది.సింగరేణి సంస్థ ద్వారా లక్షలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతున్నది సింగరేణి కంపెనీలో కార్మికులు రక్తాన్ని చెమటగా మారుస్తూ దేశానికి వెలుగులు అందించడంలో కార్మికుల పాత్ర అభినందనీయం సింగరేణి సంస్థ నాడు తట్ట చెమ్మసులతో ప్రారంభము అయి నేడు ఆధునికత యంత్రాలతో రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధిస్తూ ముందుకు సాగుతుంది.సింగరేణి సంస్థ ఒకనాడు బి ఎఫ్ ఆర్ ఎస్ లోకి పోయినప్పుడు అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం 500 కోట్ల రూపాయలు ఇచ్చి ఈ సింగరేణి సంస్థని కాపాడడం జరిగింది. సింగరేణి సంస్థ ద్వారా రామగుండం నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తూ ఈ ప్రాంత అభివృద్ధి లో భాగస్వామ్యం అవుతుంది అని



చెప్పడం జరిగింది. గతంలో సిఎస్ఆర్, డి ఎం ఎఫ్ టి నిధులు వేరే ప్రాంతాలకు వెళ్లడం జరిగింది కానీ ఇప్పుడు ఆ నిధులను ఈ ప్రాంతంలోనే ఖర్చు చేస్తూ ఈ ప్రాంతం అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుంది.నేను ఎమ్మెల్యేగా గెలిచినాక తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి ఒక సింగరేణి కార్మికుని రూపంలో వెళ్లి ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.అది సింగరేణి కార్మికుల మీద నాకు ఉన్న ప్రత్యేకమైన ప్రేమ అభిమానం సింగరేణి కార్మికులకు త్రాగునీరు విషయంలో ఇబ్బంది తలెత్తడంతో సింగరేణి చైర్మన్ తో మాట్లాడి రక్షిత మంచినీటి కోసం గ్రావిటీ ఫిల్టర్స్ ని ఏర్పాటు చేయడం జరిగింది. సింగరేణి కార్మికులకు ఏ కష్టమొచ్చినా అండగా ఉంటారని సంస్థ అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తాను అని చెప్పడం జరిగింది గత బి ఆర్ఎస్ పాలనలో సింగరేణి పూర్తి స్థాయిలో విధ్వంసము కి గురి అయ్యింది అని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి సింగరేణి సంస్థ పురోగభివృధికి పాటుపడుతుందని చెప్పడం జరిగింది సింగరేణి సంస్థ మరియు జెన్ కో ద్వారా రామగుండంలో 1ఐ800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నీ, మేడిపల్లి %ాజ%-4 లో సింగరేణి 500 మెగావాట్ల జల విద్యుత్ ప్లాంటు త్వరలోనే నెలకొల్పబోతుందని చెప్పడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సింగరేణి ప్రైవేటీకరణకి వ్యతిరేకంగా పోరాటం చేసింది అని, కొత్త బొగ్గు గనులు కోసము ప్రయత్నాలు చేస్తుంది అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, సింగరేణి అధికారులు తదితరులున్నారు.

## ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి



పాపన్నపేట,మండల రిపోర్టర్– రవి,(శుభోదయం న్యూస్ ):ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పొడిచన్ పల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది.ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు.. గ్రామానికి చెందిన బుట్ట జీవయ్య (63) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.గురువారం గ్రామ శివారులోని మంజీరా నది ఒడ్డున ఉన్న పొలం వద్ద నీరు పెట్టేందుకు వెళ్లాడు.నీళ్లు పెట్టేందుకు మోటారు ఆన్ చేయగా పనిచేయకపోవడంతో నదిలోకి దిగి ప్రమాదవశాత్తు నీట మునిగి ఊపిరాడక మృతి చెందాడు.సమీప పొలాల వారు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకొని స్థానికుల సాయంతో మృతదేహాన్ని బయటకు తీసారు.పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.భార్య కిష్టమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిసిన... తెలంగాణ రాష్ట్ర శ్రామిక మహిళ అధ్యక్షురాలు ఎ. శారద



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శ్రమ శక్తి అవార్డు గ్రహీత, శ్రామిక మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు శారద నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం కార్మికులను , ఉద్యమకారులను, బడుగు బలహీన వర్గాలకు ఎలాంటి న్యాయం చేయలేదు. చిన్నచూపు చూసినందుకేఉద్యమకారుల,కార్మికుల ఆగ్రహానికి టిఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దిగింది. మరి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయింది. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం లాగా కార్మికులను, ఉద్యమకారులను విస్మరించకుండా అందరికి న్యాయం చేయాలని కోరారు.

## మాజీ సర్పంచ్ డివి, సరాబు లకు నూతన శుభాకాంక్షలు తెలిపిన అద్దంకి నాగరాజు




ప్రకాశం జిల్లా బ్యూరో– చంద్ర (శుభోదయం న్యూస్ )సూర్యచంద్ర సేవా సంస్థ అధ్యక్షులు, పామూరు మాజీ సర్పంచ్ డివి మనోహర్, శుభోదయం న్యూస్ ప్రకాశం జిల్లా బ్యూరో చంద్ర లను స్థానిక పద్మావతి అతిథి గృహమునందు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అద్దంకి నాగరాజు. ఈ కార్యక్రమంలో పలువురు నాగరాజు మిత్రులు పాల్గొన్నారు




## షెడ్యూల్డ్ కులాల వర్గీకరణపై ఫిర్యాదుల స్వీకరణ : సింగరాయకొండ తహశీల్దారు

సింగరాయకొండ, మండల రిపోర్టర్ – పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):–ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నియమించిన ఏక సభ్య కమీషన్ చైర్మన్గా ఉన్న రిటైర్డ్ అధికారి శ్రీ రాజీవ్ రంజన్ మిశ్రా గారు తేది 05.01.2025 మరియు 06.01.2025 తేదీలలో ప్రకాశం జిల్లా పర్యటించనున్నారు.తేది 06.01.2025 ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఒంగోలు ప్రకాశం భవనములోని మీకోసం హాల్లో షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తులు మరియు సంస్థల నుండి ఫిర్యాదులు, సలహాలు, సూచనలు స్వీకరించనున్నారు.కావున షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ విషయమై ఫిర్యాదులు, అభిప్రాయాలు తెలియజేయగోరేవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సింగరాయకొండ తహశీల్దారు తెలియజేశారు.

## దారిలో అడ్డుగా ఉంచిన బండరాళ్లు, ఎద్దులబండిని తీసివేయాలి



యాడికి జనవరి 02 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( శుభోదయం న్యూస్ )తన ఇంటికి వెళ్లే దారిలో ఎద్దుల బండిని అడ్డంపెట్టి ట్రాక్టర్ ను వెళ్లకుండా చేస్తున్నారని గురువారం ఎం.పీ.డీ.వో వీర రాజు కు ఫిర్యాదు చేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే మండలంలోని తూట్రాళ్లపల్లి గ్రామంలో నివసిస్తున్న వి వెంకట నాగిరెడ్డి కి ట్రాక్టర్ ను ఇంటికి తీసుకువెళ్లే రస్తాలో జి ఆదిరెడ్డి మరియు జి లక్ష్మిరెడ్డి అనే వ్యక్తులు ఎద్దుల బండిని రస్తా మీద ఉంచి ట్రాక్టర్ ను వెళ్లకుండా చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఇంతకు మునుపు ఈ సమస్య మీద కోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ వారు మళ్లీ ఇదేవిధంగా బండరాళ్లను, ఎద్దుల బండిని అడ్డం పెడుతున్నారని దానివల్ల దారిలో వెళ్లే మిగతా వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని అర్జీలో రాసుకోచ్చారు. ఇంతకుముపు మూడుసార్లు ఇదేవిధంగా అర్జీలు ఇచ్చిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. కావున పరిస్థితిని పరిశీలించి దారిలో అడ్డుగా ఉంచిన బండరాళ్లు ,ఎద్దుల బండిని తొలగించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ గురువారం యాడికి ఎంపీడీవో కి అర్జీ ఇవ్వడం జరిగిందని బాధితుడు విలేకరులకు తెలియజేశారు..

## నేషనల్ హైవేస్, రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్ కి మర్యాదపూర్వకంగా కలిసిన ఎల్లేని..

:కేంద్ర ప్రభుత్వ నిధులతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి 167 జాతీయ రహదారి పనులను ఒక పద్ధతి ప్రకారం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్వాలిటీ గా చేపడుతున్న సందర్భంగా వారికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఎల్లేని...అంతేకాకుండా మరో 5 నుంచి 6 నెలల్లో రహదారి మొత్తం పూర్తి అవుతుందని వారు తెలియజేశారని తెలిపారు ఎల్లేని..అంతేకాకుండా ఐకానిక్ బ్రిడ్జ్ కి సంబందించిన టెండర్ల ప్రక్రియ లిఈ నెల 10 వ తేదీ వరకు పూర్తి అయ్యి 1082.56 కోట్ల తోలిదానికి సంబందించిన పనులు మార్చ్,ఏప్రిల్ లో ప్రారంభం అవుతాయాని వారు తెలిపారు అన్నారు ఎల్లేని...దానితో పాటు బ్రిడ్జ్ కి సంబందించిన లిఅప్రోచ్ రోడ్ల కోసం 436.9 కోట్లు(తెలంగాణ లో 8 కిలోమీటర్లు పొడవున , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబందించిన 5.3 కిలోమీటర్లు) సాంక్షన్ అయ్యిందని, ఈ నెల 15 వ తేదీ వరకు టెండర్లు పూర్తి అయ్యి మర్చి నెలలో పనులు ప్రారంభం అవుతాయాని,లికృష్ణ ప్రసాద్ తెలియజేశరని,వారికీ ధన్యవాదములు తెలిపారు ఎల్లేని..మొన్న ఎన్నికల్లో కేంద్ర మంత్రి నతిన్ గడ్కరి ఇచ్చిన హామీ మేరకు అల్లంపూర్ నుంచి నల్గొండ వయ కొల్లాపూర్ వెల్టూర్ గుంది మల్ల బ్రిడ్జి నిర్మించి మరో జాతీయ రహదారి ప్రధాన్య క్రమంలో పెట్టి రాబోయే సాంక్షన్ లో అది మంజూరు అయ్యేటట్టు ప్రయత్నం చేయగలరని మనవి చేయడం జరిగింది. దానికి సానుకులంగా స్పందించి మర్చి నెలలో సాంక్షన్ కావడం కోసం నా వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది..కాబట్టి మనమంత ఒక్కసారి ఆలోచించల్సిన విషయం ఏమిటంటే కొల్లాపూర్ అభివృద్ధి కోసమే చిత్త శుద్ధితో పాటుపడుతున్న మన సుధాకరన్నా.. పేద ప్రజల సంక్షేమం కోసం,దేశ అభివృద్ధి కోసం పనిచేస్తున్న పార్టీ బీజేపీ..సేవ చేసే గుణం ఉన్న వాడు మన సుధాకరన్నా.... కొల్లాపూర్ ప్రజల అభివృద్దే తన అభివృద్ధి అని ముందుకు వెళ్తున్న నాయకునికి అండగా నిలబడుదాం .ఒక్కసారి జాతీయ రహదారి,ఐకానిక్ బ్రిడ్జ్ పనులు పూర్తి కాగానే కొల్లాపూర్ ప్రాంతం ఒక మహా నగరంగా వికసిస్తూ అభివృద్ధి పథం లో దూసుకుపోవడం ఖాయం..

## రైతు భరోసా కోసం కొత్తగా దరఖాస్తులు..! జనవరి 14 నుంచి అమలు..!!



కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోయే రైతు భరోసా పథకంపై కేబినెట్ సబ్ కమిటీ ఇవాళ చర్చించింది. రైతు భరోసా అమలు కోసం కొత్తగా రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోయే రైతు భరోసా పథకంపై కేబినెట్ సబ్ కమిటీ ఇవాళ చర్చించింది. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు అధికారులు హాజరై, రైతు భరోసా విధివిధానాలపై చర్చించారు. ఎల్లుండి జరిగే కేబినెట్ సమావేశంలో రైతు భరోసా అమలుపై తుది నిర్ణయం తీసుకోనున్నారు.పంట సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టొద్దని కమిటీ అభిప్రాయ పడినట్లు సమాచారం. రైతు భరోసా అమలు కోసం కొత్తగా రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించే అవకాశం ఉంది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించాలని నిర్ణయించారు. సంక్రాంతి పండుగ(జనవరి 14) నుంచి రైతు భరోసా అమలు చేసే అవకాశం ఉంది. ధరణి ప్రకారం కోటి 53 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు సమాచారం. సాగు చేయని భూములు తీసేస్తే కోటి 30 లక్షల ఎకరాలకు రైతు భరోసా అందే అవకాశం ఉంది.

## జామ్ నగర్ అంటే ఇంక పెండ్లిండ్లకే కాదు.. ఆకాశ్ అంబానీ ఏమన్నారంటే..?!



'రిలయన్స్ కుటుంబ రత్నం'గా పేరొందిన జామ్ నగర్ను ప్రపంచంలోనే అత్యున్నత ప్రమాణాలు గల ఏఐ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కేంద్రంగా తీర్చిదిద్దుతామని రిలయన్స్ డైరెక్టర్ ఆకాశ్ అంబానీ పేర్కొన్నారు.రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ ఆకాశ్ అంబానీ కీలక ప్రకటన చేశారు. గుజరాత్లోని జామ్ నగర్ రిఫైనరీని అడ్వాన్స్డ్ ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఇన్ఫ్రాస్ట్రక్చర్ కేంద్రంగా రూపుదిద్దుతామని తెలిపారు. 'రిలయన్స్ కుటుంబ రత్నం'గా పేరొందిన జామ్ నగర్ను ప్రపంచంలోనే అత్యున్నత ప్రమాణాలు గల ఏఐ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. రిలయన్స్ జామ్ నగర్ రిఫైనరీ ఏర్పాటై 25 ఏండ్లు పూర్తయిన సందర్భంగా సోదరి ఈషా అంబానీ, సోదరుడు అనంత్ అంబానీలతో కలిసి జామ్ నగర్లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకాశ్ అంబానీ మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును 24 నెలల్లో పూర్తి చేస్తామని ప్రతీన బూనారు. రిలయన్స్ వృద్ధికి సమిష్టి విజన్ ఉందని ప్రకటించారుఇందుకోసం జామ్నగర్లో భవన నిర్మాణం కూడా ప్రారంభమైంది. 24 నెలల్లోనే ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పారు. ఈషా అంబానీ, అనంత్ అంబానీలతోపాటు తాను రిలయన్స్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కట్టుబడి ఉన్నాం అని చెప్పారు. రిలయన్స్ వృద్ధికి తాము నిబద్ధతతో కలిసి పని చేస్తున్నామని తెలిపారు. ఎల్లవేళలా జామ్ నగర్ రిలయన్స్ కు రత్నం వంటిదన్నారు. ఇది తమ తల్లిదండ్రులతోపాటు యావత్ రిలయన్స్ కుటుంబం నిబద్ధత అని చెప్పారు. ఐటీ రంగ ప్రపంచంలో జామ్ నగర్ను గ్లోబల్ లీడర్గా తీర్చి దిద్దుతామని తెలిపారు.1999 డిసెంబర్ 28న రిలయన్స్ జామ్ నగర్ రిఫైనరీ స్థాపించారు. ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద రిఫైనింగ్ హబ్గా ఎదిగింది. ప్రారంభంలో దీని భవిష్యత్ మీద పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు. రోడ్లు, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతుల్లేవని అంతర్జాతీయ నిపుణులు పెదవి విరిచారు. కానీ, రిలయన్స్ ఫౌండర్ ధీరూభాయ్ అంబానీ ఆ అనుమానాలను కొట్టిపారేస్తూ కేవలం 33 నెలల్లోనే రిఫైనరీ నిర్మాణం పూర్తి చేశారు.

శుభోదయం
ప్రతీ అక్షరం.. ప్రజా సమరం...
WWW.SUBHODAYAMDAILY.COM


## మనుబాకర్, గుకేష్ సహా నలుగురికి ఖేల్ రత్న



న్యూఢిల్లీ : రెండు ఒలింపిక్ పతకాల విజేత మనుబాకర్, ప్రపంచ చెస్ చాంపియన్ డి.గుకేష్ సహా మరో నలుగురికి కేంద్ర ప్రభుత్వం ఖేల్ రత్న అవార్డులను ప్రకటించింది. పురుషుల హాకీలో హర్మన్ ప్రీత్ సింగ్, పారాఒలింపిక్ గోల్డ్‌మెడల్ విజేత ప్రవీణ్ కుమార్‌లకు అవార్డులను ప్రకటించినట్లు కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. వీరితో పాటు 17 మంది పారా అథ్లెట్లు సహా 32 మంది అథ్లెట్లను అర్జున అవార్డు కోసం ఎంపిక చేసినట్లు వెల్లడించింది. విజేతలకు జనవరి 17న ఉదయం 11.00 గంటలకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు తెలిపింది.ం

## విచారణను వేగవంతం చేయాలని ఆదేశించిన బాంబే హైకోర్టు



ముంబయి : ప్రముఖ హేతువాది, రచయిత, సిపిఐ నేత గోవింద్ పన్సారే హత్యకేసులో త్వరితగతిన విచారణ జరపాలని బాంబే హైకోర్టు గురువారం ఆదేశించింది. ఈ హత్యకేసులో ప్రధాన నిందితుడు వీరేంద్ర తవాడే దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ అజరు ఎస్. గడ్కరీ, జస్టిస్ కమల్ ఖాటాలతో కూడిన డివిజన్ బెంచ్ కొట్టివేసింది. ఈ కేసులో దర్యాప్తు చేయాల్సిన అంశం పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను గుర్తించడం మాత్రమేనని పేర్కొంది. విచారణపై ఈ కోర్టు పర్యవేక్షణ అవసరం లేదని, అయితే పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకున్న తర్వాత, విచారణను వేగవంతం చేయాలని ట్రయల్ కోర్టును ఆదేశిస్తామని డివిజన్ బెంచ్ తెలిపింది. గోవింద్ పన్సారేను 2015, ఫిబ్రవరి 20న మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో ఆయన నివాసం సమీపంలో హిందూ సంఘాలు కాల్చి చంపిన సంగతి తెలిసిందే. ఈ కేసు విచారణ మందగించడంతో ఆయన కుమార్తె స్మితా పన్సారే బాంబే హైకోర్టును ఆశ్రయించారు.

## ట్రంప్ హెూటల్ భవనం ఎదుట పేలుడు.. ఒకరు మృతి




లాస్ ఏంజెల్స్ : అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్‌కి చెందిన అంతర్జాతీయ హెూటల్ భవనం ఎదుట బుధవారం పేలుడు జరిగింది. టెల్సా సైబర్‌ట్రక్ కారులో అమర్చిన పేలుడు పదార్థం పేలిందని, ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి మరణించగా, ఏడుగురికి స్వల్ప గాయాలైనట్లు లాస్ వెగాస్ షెరిఫ్ మీడియాకు తెలిపారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించామని అన్నారు. హెూటల్ భవనం ఎదుట ఎలక్ట్రిక్ కారులో మంటలు వస్తున్న దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. పేలుడు ఘటనపై అధ్యక్షుడు బైడెన్ స్పందించినట్లు వైట్‌హౌస్ ఓ ప్రకటనలో తెలిపింది. అవసరమైన చర్యలు చేపట్టాల్సిందిగా అధికారులకు ఆదేశించినట్లు వెల్లడించింది. న్యూఆర్లీన్స్‌లోని కెనాల్, బోర్బన్ వీధిలో న్యూ ఇయర్ వేడుకలపై దుండగుడు కారుతో తొక్కించిన ఘటన మరువక ముందే ఈ ఘటన జరిగింది. కారుతో వీలైనంత మందిని తొక్కించడంతో పాటు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే.ం

## సంధ్య థియేటర్ ఘటన
## నిర్మాతల అరెస్టుపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు



హైదరాబాద్ : సంధ్య థియేటర్ ఘటనకు సంబంధించిన కేసులో నిర్మాతలను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. పుష్ప-2 సినిమా నిర్మాతలైన యలమంచిలి రవిశంకర్, యెర్నేని నవీన్‌లను అరెస్ట్ చేయవద్దని పోలీసులను ఆదేశించింది. అయితే వారు ాదర్యాప్తుకు సహకరించాలని జస్టిస్ కె.సుజన తీర్పునిచ్చారు. పుష్ప-2 సినిమా ప్రదర్శన సమయంలో సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనలో ఓ మహిళ మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై చిక్కడపల్లి పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ రవిశంకర్, నవీన్‌లు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో అరెస్టయిన థియేటర్ మేనేజర్ అడ్ల శరత్‌చంద్రనాయుడు, అల్లు అర్జున్ వ్యక్తిగత సిబ్బంది చెరుకు రమేశ్, శ్రీరాములు రాజు బెయిలు మంజూరు చేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌లపై విచారణను న్యాయమూర్తి ఈ నెల 6వ తేదీకి వాయిదా వేశారు.ం

## అణు స్థావరాల వివరాలు మార్పిడి చేసుకున్న భారత్- పాక్



న్యూఢిల్లీ : భారత్, పాకిస్తాన్ తమ దేశాల్లోని అణు స్థావరాల జాబితాను పరస్పరం మార్పిడి చేసుకున్నాయి. మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని ఈ ఏడాది కూడా పాటించాయి. ఈ విషయాన్ని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఒక దేశంలోని అణు కేంద్రాలపై మరో దేశం దాడి చేయకూడదనే ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా ఈ జాబితాను అందజేసుకున్నాయి. ఇరుదేశాలు ఏకకాలంలో ఈ ప్రక్రియ పూర్తి చేసినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. "దౌత్యమార్గాల ద్వారా భారత్, పాకిస్తాన తమ అణు స్థావరాల జాబితాను పంచుకున్నాయి. ఏకకాలంలో ఈ ప్రక్రియ పూర్తయ్యింది. కాశ్మీర్ సమస్యతో పాటు ఉగ్రవాదంపై కూడా రెండు దేశాల మధ్య జాబితా మార్పిడి జరిగింది. ఈ జాబితాను ఇలా ఇచ్చిపుచ్చుకోవడం ఇది వరుసగా 34వ సారి" విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. 1988 డిసెంబర్ 31న అణు స్థావరాలపై దాడులకు వ్యతిరేకంగా ఇరుదేశాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ వివరాలను పరస్పరం అందజేసుకుంటున్నాయి. ఒప్పందం ఆర్టికల్-2 నిబంధన ప్రకారం ప్రతి సంవత్సరం అణు స్థావరాల సమాచారం అందజేసుకోవాలి. దీని ప్రకారం 1992 జనవరి 1 నుంచి ప్రతి సంవత్సరం అదే రోజు అణు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటున్నాయి.

## అమెరికాను వణికిస్తున్న వరుస కాల్పులు




న్యూయార్క్ : వరుస కాల్పుల ఘటనలతో అమెరికా వణుకుతోంది. న్యూఆర్లీన్స్ కాల్పులు, అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ భవనం ఎదుట పేలుళ్ల ఘటనలు మరువక ముందే మరో కాల్పులు ఘటన చోటుచేసుకుంది. న్యూయార్క్‌లోని ఓ నైట్‌క్లబ్‌లో కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 10 మందికి గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. మరిన్ని వివరాలు తెలియాల్సి వుంది.

# మణిపూర్ చల్లారుతుందా



ఇరవై నెలల నుంచి మహెూగ్రంగా మండుతున్న మణిపూర్‌లో తొలిసారి ఒక చల్లని సాంత్వన వాక్యం వినబడింది. రాష్ట్రంలో ఇంతవరకూ జరిగిన హింసాకాండకు క్షమాపణ కోరుతున్నానని నూతన సంవత్సర ఆగమనవేళ ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ ప్రకటించారు. అనుకోనిది చోటు చేసుకున్నప్పుడు క్షమాపణ కోరటంవల్ల వెంటనే అంతా చక్కబడుతుందని అనుకోనవసరం లేదు. కానీ నేరగాళ్లపై చర్య తీసుకుంటారన్న విశ్వాసం కలిగినప్పుడు బాధిత పక్షంలో ప్రతీకార వాంఛ సన్నగిల్లుతుంది. వారిని రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలనుకునేవారి ఆటలు సాగవు. కానీ ఇన్నాళ్లుగా మణిపూర్‌లో జరిగింది వేరు. 2023 మే నెలలో ఘర్షణలు రాజుకున్నప్పుడు బీరేన్ సింగ్ చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. రెండు ప్రధాన తెగలు మొయితీ-కుకీలు ఘర్షణ పడుతున్నారన్న సంగతిని గుర్తించటానికే నిరాకరించారు. 'ఇదంతా కుకీ ఉగ్రవాదులకూ, భద్రతా దళాలకూ సాగు తున్న ఘర్షణ' అంటూ భాష్యం చెప్పారు. మొయితీకి చెందిన నేతగా కుకీల తీరుపై ఎలాంటి అభి ప్రాయాలైనా, అభ్యంతరాలైనా ఆయనకు ఉండొచ్చు. కానీ సీఎం హెూదాలో అలా మాట్లాడరాదన్న సంగతిని బీరేన్ గ్రహించలేకపోయారు. ఆ వెంటనే రక్షణ దళాల చీఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ ముఖ్యమంత్రి ప్రకటనను తోసిపుచ్చారు. అవి స్పష్టంగా తెగల ఘర్షణలేనని చెప్పారు. మణిపూర్ హింసకు ఇంతవరకూ 260 మంది బలి కాగా, 60,000 మంది ఇప్పటికీ రక్షణ శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. రాష్ట్రం రెండు తెగలమధ్యా చీలిపోయింది. ఒకరి ప్రాంతాల్లోకి మరొకరు వెళ్లే పరిస్థితి లేదు. రెండు రోజుల క్రితం కేంద్ర హెూంశాఖ విడుదల చేసిన నివేదిక గమనిస్తే మణిపూర్ ఎంత అధ్వాన్నంగా ఉన్నదో తెలుస్తుంది. అక్కడ మొయితీ, కుకీ, జోమీ తెగల పరస్పర ఘర్షణలవల్ల హింసాకాండ రాజుకుందనీ, మిలిటెంట్ల ప్రాబల్యం పెరిగిందనీ నివేదిక సారాంశం. మొత్తంగా ఈశాన్య ప్రాంతంలో అశాంతికి 77 శాతం మణిపూర్ పరిణామాలే కారణమని తెలిపింది. మొయితీ తెగను కూడా ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ మణిపూర్ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఈ సమస్యకు మూల కారణం. 2023 మే 3న ఆ తీర్పును వ్యతిరేకిస్తూ మణిపూర్‌లోని ఆల్ ట్రైబల్స్ స్టూడెంట్స్ యూని యన్ నిర్వహించిన ర్యాలీపై మొయితీల దాడి, దానికి ప్రతిగా కుకీలు రెచ్చిపోవటం పరిస్థితిని దిగజార్చింది. చివరకు మహిళలపై గుంపులు దాడిచేసి వారిని వివస్త్రలను చేయటం, నగ్నంగా ఊరే గించి అత్యాచారాలకు తెగబడటం యధేచ్ఛగా సాగాయి. ఇక గృహదహనాలు, ఇతర ఆస్తుల ధ్వంసం వంటివి సరేసరి. పోలీస్ స్టేషన్లపై, సాయుధ రిజర్వ్ బెటాలియన్ స్థావరాలపై దాడులకు దిగి వేలాది తుపాకులు, రాకెట్ లాంచర్లు, లక్షల తూటాలు అపహరించారు. వేలాదిమంది కొంపా గోడూ వదిలి చెట్టుకొకరు పుట్టకొకరయ్యారు. ఆఖరికి ఇవి మత ఘర్షణలుగా కూడా పరిణమించాయి. వాస్తవానికి ఒక తెగవారంతా ఒకే మతంవారని చెప్పటానికి వీల్లేదు. అయితే కుకీల్లో అత్య ధికులు క్రైస్తవులుకాగా, హిందువులు కూడా ఉంటారు. మొయితీల్లో కూడా క్రైస్తవ మతాన్ని అనుస రించేవారున్నా వారి సంఖ్య తక్కువ. అత్యధికులు హిందువులు. ఈ పరస్పర వైషమ్యాల పర్యవ సానంగా చర్చిలను ధ్వంసం చేసిన ఉదంతాలు చాలానే ఉన్నాయి. నూతన సంవత్సర వేళ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకూ, ప్రధాని నరేంద్ర మోదీకీ సమర్పించిన వినతిపత్రంలో 2023 నుంచి ఇంత వరకూ మణిపూర్‌లో 360 చర్చిలను ధ్వంసం చేశారని 400 మంది సీనియర్ క్రిస్టియన్ నాయకులు తెలియజేశారు. క్రైస్తవులపై దాడులు జరిగిన ఉదంతాలు 720 ఉన్నాయని వారంటున్నారు. ఘర్షణలు అడపా దడపా ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. అపహరించిన ఆయుధాలు అప్ప గించమని పోలీసులు చేసిన వినతి పెద్దగా పనిచేయలేదు. ఇప్పటికీ మొయితీ, కుకీ తెగలవద్ద కుప్ప లుగా ఆయుధాలున్నాయి. ఇందులో అపహరించిన వాటితోపాటు పొరుగునున్న మయన్మార్‌నుంచి వచ్చిపడుతున్న ఆయుధాలున్నాయని పోలీసులు చెబుతున్నారు. మణిపూర్‌తో పాటు ఇతర ఈశాన్య రాష్ట్రాలు ఎంతో వైవిధ్యభరితమైనవి. అక్కడ 400కు పైగా తెగలున్నాయి. భిన్న సంస్కృతులు, విశ్వాసాలకు చెందిన వీరంతా కొన్ని మినహాయింపులతో శతాబ్దాలుగా కలిసిమెలిసి ఉంటున్నారు. అయితే పరిమిత వనరులను ఇంతమందితో పంచుకోవాల్సి రావటంవల్ల అందరిలోనూ భయాందోళనలున్నాయి. ఇది సాయుధ బృందాలకు ఊపిరిపోస్తోంది. తమకు స్వయం పాలిత ప్రాంతాలు కావాలన్న డిమాండ్ బయల్దేరుతోంది. ఈ నేపథ్యంలో అక్కడ ఎంతో జాగ్రత్తగా అడుగు లేయాల్సి వుండగా ఇన్నాళ్లూ మణిపూర్ నిర్లక్ష్యానికి గురైంది. ఇప్పుడు బీరేన్ సింగ్ ప్రకటన తర్వాతైనా వాస్తవాల ఆధారంగా నిర్దిష్ట చర్యలు ప్రారంభం కావాలి. సమస్య బయల్దేరినప్పుడు కిందిస్థాయిలో తగిన చర్యలు తీసుకోవటంలో విఫలమైనప్పుడే అవి పెరిగి పెద్దవై పరిష్కారానికి అసాధ్యంగా పరిణమిస్తాయని అమెరికా మాజీ రక్షణమంత్రి రాబర్ట్ గేట్స్ ఒక సందర్భంలో అంటారు. మొన్న జూన్‌లో ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సమస్య ఉగ్రరూపం దాల్చిందని చెప్పిన సంగతి మరిచిపోరాదు. బాధిత పక్షాలకు భరోసా కల్పించే విధంగా అడుగులేస్తే, ఉపాధి కల్పనకు నడుం బిగిస్తే క్రమేపీ అంతా సర్దుకుంటుంది. ఏ తెగ హక్కులకూ భంగం కలగనీయబోమని, మారణకాండ కారకులను కఠినంగా శిక్షిస్తామని సంకేతాలు పంపితే ఉద్రిక్తతల ఉపశమనానికి ఆ వాగ్దానాలు తోడ్పడతాయి. రాజకీయ పక్షాలు సైతం ఈ సమయంలో బాధ్యతాయుతంగా మెలగాలి.

# ఆశలతో అడుగేద్దాం




వెలుగుపూలై పూయాలి' అని కవి పిలుపిచ్చినట్టు గత స్మృతులను నెమరేస్తూనే కొత్త ఆశలకు ఊపిరి పోసుకోవాలి. అనుభవాల నుండి గుణపాఠాలు నేర్చుకోవాలి. జ్ఞాపకాల్లో ఉండే ప్రయోజనం అదే మరి. ఈ ఉదయం ఒక్కసారి వెనక్కి చూసి ముందుకు పురోగమించాలి. కొత్త వత్సరాన్ని ఉత్సాహంగా పరిగెత్తించాలి.ఐరాజకీయంగా చూస్తే గత పదేండ్ల నుండి దేశంలో తమకు తిరుగులేదని, తాము చేసిందే శాసనమని విర్ర వీగే మతతత్వ, నిరంకుశ శక్తులకు 2024 ఎన్నికల్లో ప్రజలు కీలెరిగి వాత పెట్టారు. గతేడాది మనకందించిన ఓ స్ఫూర్తిదాయకమైన తీర్పుగా దీన్ని చెప్పుకోవచ్చు. అయితే ఎన్ని వాతలు పెట్టినా కాషాయ దళం మాత్రం ప్రజలను విచ్ఛిన్నం చేసే విధానాల నుండి వెనక్కు తగ్గకపోవడం గమనిం చాల్సిన విషయం. ఫెడరల్ వ్యవస్థకు విఘాతం కలిగించే జమిలి ఎన్నికల అజెండాను పదే పదే ముందుకు తెస్తూనే ఉన్నారు. ఏదో ఒక రూపంలో దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగిస్తున్నారు. న్యాయవ్యవస్థలోనూ మార్పులు తెచ్చారు. కార్మికుల గొంతు కోసేందుకు నాలుగు నల్ల చట్టాలు తెచ్చిపెట్టారు. ఇలా రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానిస్తున్నారు. ప్రజలు గతేడాది ఎంత అప్రమత్తంగా ఉన్నా చాపకింద నీరులా బీజేపీ ప్రభుత్వం తన విధానాలను అమలు చేస్తూనే ఉంది. ఇలా మతోన్మాద ప్రమాదం వెన్నంటే ఉంటూ ప్రజలపై దాడి కొనసాగి స్తోంది. దేశ ఆర్థిక పరిస్థితులూ దిగజారిపోతున్నాయి. ఒకవైపు రూపాయి విలువ పాతాళానికి పడిపోతున్నది. మరోవైపు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. గత కాలపు పీడననొకమారు పరామర్శిస్తే.. మహిళలు, బలహీన వర్గాలు, దళితులు, గిరిజనులు, ఆదివాసీలపై దాడులు విపరీతమైన పెరిగిపోయాయి. కోల్‌కతా మహిళా డాక్టర్ ఉదంతం దీనికి ఓ ఉదాహరణైతే.. గురువు చేత విద్యార్థి కాళ్లు పట్టించిన దారుణ ఘటన మన పాలకుల మతోన్మాద విధానాలకు పరాకాష్టగా చెప్పుకోవచ్చు. మణి పూర్ మంటలు ఇంకా చల్లారలేదు. అక్కడి సమస్య రావణకాష్టంలా రగులుతూనే ఉంది. నిజానికి మన పాలకులకు కావల్సింది కూడా ఇదే. కాశ్మీర్‌లో ఉగ్రదాడులూ ఆగలేదు. ఒక్క మన దేశమే కాదు ప్రపంచం యావత్తు అభద్రతలోనే ఉంది. బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం కొనసాగుతుంటే పాలస్తీనా, ఉక్రెయిన్ వంటి దేశాల్లో ఏండ్ల తరబడి సాగుతున్న యుద్ధాలు అక్కడి ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఈ యుద్ధాల్లో బలైపోతుంది సామాన్య, సాధారణ, బలహీన ప్రజలే. అందునా పిల్లలు, మహిళలే. పాలుతాగే పసిపిల్లల శవాలు మన కండ్ల ముందు నిత్యం కదలాడుతూనే ఉన్నాయి. ఈ అంతర్జాతీయ యుద్ధాలకు సామ్రాజ్య వాదాలు కారణమైతే మన దేశంలో జరుగుతున్న ఆరాచకాలకు, విధ్వంసాలకు కారకులు ఫాసిస్టు శక్తులుగా ఉన్న మతోన్మాదులనేది జగమెరిగిన సత్యం. ఇటువంటి పరిస్థితుల్లో సీపీఐ(ఎం)కు ప్రతిభా వంతంగా నేతృత్వం వహించిన ఏచూరి మరణం దేశ మతో న్మాద వ్యతిరేక ఉద్యమాలకు తీరని నష్టం. ఇటీవల మనల్ని వదిలి వెళ్లిపోయిన లౌకికవాది, మాజీ ప్రధాని మన్మో హన్ మరణం మరో దెబ్బ. అలాగే మన దేశ కళను విశ్వవ్యాపితం చేసిన జాకీర్ హుస్సెన్ మరణం, సినీ ప్రపంచంలో ఓ ప్రత్యామ్నాయానికి మార్గం వేసిన శ్యాంబెనగన్‌లను కోల్పోవడం గతం మిగిల్చిన చేదు జ్ఞాపకాలు. వీరి మరణం దేశ అభ్యుదయ ఉద్యమాలకు, రాజకీయ, కళా రంగాలకు తీరని లోటు. గత అనుభవాలను పరిశీలిస్తే.. ప్రజలు ఎక్కడైతే చైతన్యయుతంగా పోరాటం చేస్తున్నారో అక్కడ పాలకులు వెనకడుగు వేస్తున్నారనేది కూడా గతేడాది నుండి మనం నేర్చుకున్న పాఠం. అక్కడక్కడ తమ పోరాటాలతో ప్రజలు పాలకుల మెడలు వంచుతున్నారనే నిజాన్ని ఈ సందర్భంగా మనం గుర్తు చేసుకోవాలి. ఈ పాఠాన్ని మనం 2024 నుండి నేర్చుకోవల్సిన అవసరం ఉంది. రాబోయే కాలంలోనూ పాలకుల విధానాలను తిప్పికొట్టేందుకు పోరాటాలే మార్గమని ఈ అనుభవాలే చెబుతున్నాయి. కనుక గతేడాది ఘటనలు, ప్రభుత్వ విధానాల నుంచి గుణపాఠాలు తీసుకొని, వచ్చే ఏడాదికి మరింత చైతన్యవంతమై పోరాడాల్సిన అవసరం ఉన్నది. ఇదే సందర్భంలో లౌకికశక్తులు మరింత బలపడాల్సిన అవసరమూ కనిపిస్తున్నది. 2025లో మరింత సంఘటితమై ప్రజలు పోరాడకపోతే మరిన్ని దాడులు జరిగే ప్రమాదముంది. ఐక్య పోరాటాలే నేడు ప్రజల ముందున్న కర్తవ్యం.

# ధర్నాచౌక్‌ని అడిగి చూడండి



కాలగర్భంలో మరో ఏడాది గడిచి రెండ్రోజులైంది. నూతన ఆశలు, ఆకాంక్షలతో కొంగొత్త ఏడాది మన జీవితాల్లోకి వచ్చి చేరింది. ఇలా సంవత్సరాలు వస్తున్నాయి.. పోతున్నాయి. ఈ క్రమంలో మన జీవితాల్లో ఇంకా చెప్పాలంటే రాష్ట్రంలోని లక్షలాది మంది పేదలు, శ్రామికులు, కర్షకుల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయా? అనే అంశాన్ని లోతుగా పరిశీలించాలి. పరిష్కార మార్గాలూ వెతకాలి. ఏదైనా ఒకపని చేసినప్పుడు అది మంచిదా? చెడ్డదా? అనే తూకం వేయాల్సి వచ్చినప్పుడు అది ఎక్కువమందికి ప్రయోజనం చేకూర్చితేనే మంచిదని చెబు తుంటారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు కొలువుదీరి ఏడాది పూర్తయిన క్రమంలో అలా చూస్తే గనుక కచ్చితంగా ప్రభుత్వం తన విద్యుక్త ధర్మాన్ని పాటించలేదని చెప్పక తప్పదు. హైదరాబాద్ ఇందిరాపార్కులోని ధర్నాచౌక్‌ను ఒక్కసారి అడిగి చూస్తే ఈ విషయం ఇట్టే తెలిసిపోతుంది. ఆశా వర్కర్లు తమ డిమాండ్ల సాధన కోసం తాజాగా అక్కడ పిడికెళ్లెత్తారు. రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం, ఇతర హామీలపై ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానాల పట్ల కాంగ్రెస్ ఇప్పుడు కిమ్మనకపోవటం ఆ పార్టీ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం. తెలంగాణలో కోటిమంది దాకా ఉన్న కార్మికుల కనీస వేతనాలపై గత సర్కార్ నోరు మెదపక పోవటం దాని బాధ్యతా రాహిత్యానికి పరాకాష్ట. అయితే.. అదే అలసత్వం ఇప్పుడూ కొనసాగటం కాంగ్రెస్ కార్మిక వ్యతిరేక విధా నాలకు ప్రబల సాక్ష్యం. మరోవైపు నూతన రేట్ల ఒప్పందాలను అమలు చేయకుండా సివిల్ సప్లయిస్, జీసీసీ కార్మి కులను సమ్మెలోకి నెట్టటాన్ని తప్పు బట్టకుండా ఉండలేం. వేతనాల పెంపు, బకాయి వేతనాల విడుదల, పర్మినెంట్ కోసం రాష్ట్రంలోని పంచాయతీ సిబ్బందికి సర్కారుకు మధ్య 'పంచాయితీ' కొనసాగుతోంది. సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు, సిబ్బంది 'మా సమస్యలను పరిష్కరించండి మహాప్రభో' అంటూ ప్రభుత్వ పెద్దలకు మొర పెట్టు కుంటున్నా ఫలితం శూన్యం.ఇలా చెప్పుకుంటూపోతే కార్మికులు, కష్టజీవుల సమస్యలు రాష్ట్రంలో ఎన్నో..ఎన్నెన్నో. గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులు, దాని తప్పులకు సంబంధించి శ్వేతపత్రాల మీద పత్రాలు విడుదల చేసిన ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం వాటి పేరిట ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా నాన బెడుతోందనే విమర్శలు ఇప్పటికే వెల్లువెత్తుతున్నాయి.'బీఆర్ఎస్ చేసిన అప్పుల గురించి ఎన్నికల సమయంలో, హామీలిచ్చే ముందు తెలి యదా?' అనే వ్యంగ్యాస్త్రాలనూ ప్రభుత్వం తట్టుకోవాల్సిన పరిస్థితి. ముఖ్యంగా రైతులను ఆదుకునే రైతు భరోసా, మహిళలు, వ్యవసాయ కార్మికులకు చేయూతనిచ్చే ఆర్థిక సాయాలు, అవ్వాతాతలు ఆత్మగౌరవంతో బతికేలా చేసే పింఛన్ల పెంపు తదితరాంశాల్లో సర్కారు మొద్దునిద్రను వీడి సత్వరమే చర్యలు గైకొనాలి. ఇటీవల కన్నుమూసిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ తీసుకొచ్చిన, ఆయన తన గత యజమాని ప్రపంచ బ్యాంకు నుంచి మోసుకొచ్చిన ఎల్‌పీజీ విధానాల గురించి దేశవ్యాప్తంగా చర్చ కొనసాగుతున్న తరుణంలో వాటికి పురుడుపోసిన కాంగ్రెస్సే రాష్ట్రంలో అధికారంలో ఉంది. పైన చెప్పుకున్న అనేకానేక సమస్యలకు, వాటిని పరిష్కరిం చకపోవటానికి ఎల్‌పీజీ విధానాలే కారణమని ఆర్థికవేత్తలు, నిపుణలు నొక్కి చెబుతున్నారు. అనేక దేశాల అనుభవం కూడా అదే. కాంగ్రెస్ తీసుకొచ్చిన ఆ విధానాలను మరింత దుందుడుకుగా అమలు చేస్తున్న కేంద్రంలోని బీజేపీ, దానికి మతంరంగు అద్దింది. ఈ పదకొండేండ్ల ఏలుబడిలో 'కార్పొరేట్, కమ్యూనల్' గొలుసు బలపడి, మరింత ధృడ పడింది. అయోధ్య రామాలయం నిర్మాణం పూర్తయింది. ఆర్టికల్ 370 రద్దు సంప్రాప్తించింది. కామన్ సివిల్ కోడ్ దిశగా అడుగులు పడుతున్నాయి. మధ్యప్రదేశ్‌లో, తాజాగా రాజస్థాన్‌లోని మసీదులు, దర్గాలపై మతోన్మాదుల కన్ను పడింది. ఇలాంటి తరుణంలో కార్మికవర్గ శ్రేయస్సు, రైతురాజ్యం, పేదల బతుకుల్లో వెలుగుల్లాంటి డైలాగులకు అర్థమే లేదు, అసలు స్థానమే లేదు. కానీ తమది ప్రజా పాలనంటూ చెప్పుకుంటున్న రేవంత్ సర్కారు తనకున్న పరిధులు, పరిమితుల మేరకైనా ప్రజల బాగుకోసం పనిచేయాలి. ఆర్థిక విధానాలను ఇప్పటికిప్పుడు మార్చలేకపోయినా తనకున్న వెసులు బాట్ల ఆధారంగా పాత చట్టాలు, జీవోలనైనా అమలు చేయగలిగే సామర్థ్యాలను సంతరించుకోవాలి. లేబర్ కోడ్‌లు తదితరాం శాలపై కేంద్ర వైఖరిని నిరసిస్తూ గొంతెత్తాలి. బీఆర్ఎస్ సర్కారు చేసిన తప్పులను ఎండగడుతూనే, ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలి. ఎంతసేపూ ఫార్ములా ఈ కార్ రేస్ తదితరాల చుట్టూ కాకుండా ప్రజలందరికీ ఉపయోగపడే పనులకు శ్రీకారం చుట్టాలి. తద్వారా '2025ను ప్రజానుకూల విధానాల సంవత్సరం'గా మార్చాలి. అంతేతప్ప కొత్త సంవత్సరంలో కూడా 'కాసులు, కేసులు, కమీషన్ల' చుట్టే కథ నడుపుతామంటే అది 'ప్రజాపాలన'కు శోభనివ్వదు.

## చిన్మయ్ కృష్ణదాస్‌కు ఎదురు దెబ్బ.. 11 మంది లాయర్లు ప్రయత్నించినా రాని బెయిల్



ఢాకా : దేశ ద్రోహం నేరారోపణలతో అరెస్టై జైల్లో ఉన్న బంగ్లాదేశ్ ఇస్కాన్ చిన్మయ్ కృష్ణదాస్‌కు ఎదురుదెబ్బ. 42 రోజులుగా జైలు జీవితం అనుభవిస్తున్న కృష్ణదాస్‌కు చటోగ్రామ్ మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టును బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. చిన్మయ్ కృష్ణదాస్‌ను నవంబర్ 25న బంగ్లాదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి దేశ ద్రోహం నేరారోపణలతో జైలు శిక్షను అనుభవిస్తున్నారు. ఈ తరుణంలో తనకు బెయిల్ కావాలని కోరుతూ కృష్ణదాస్ గురువారం చటోగ్రామ్ మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టును ఆశ్రయించారు. కృష్ణదాస్ తరుఫున కోర్టులో వాదనలు వినిపించేందుకు బంగ్లాదేశ్ సుప్రీం కోర్టు న్యాయవాది అపూర్బా భట్టాచార్యతో పాటు మరో 10 న్యాయవాదులు కోర్టులో బెయిల్ కోసం ప్రయత్నించారు. అయితే విచారణ ప్రారంభమైన 30 నిమిషాల తర్వాత ఇరు పక్షాల వాదనలు విన్న చటోగ్రామ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ఎండీ సైపుల్ ఇస్లాం కృష్ణదాస్‌కు బెయిల్ ఇచ్చేందుకు తిరస్కరించినట్లు చటోగ్రామ్ మెట్రోపాలిటన్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడ్వకేట్ మోఫిజుర్ హక్ భుయాన్ తెలిపారు. కృష్ణదాస్‌కు బెయిల్ రాకపోవడంపై కోల్‌కతా ఇస్కాన్ వైస్‌ప్రెసిడెంట్ రాధా రామ్‌మోహన్ దాస్ విచారం వ్యక్తం చేశారు. '42 రోజులుగా జైలు శిక్షను అనుభవిస్తున్న చిన్మోయ్ కృష్ణదాస్‌కు కొత్త ఏడాదిలో జైలు జీవితం నుంచి విముక్తి కలుగుతుందని ఆశించాం. కానీ ఇవాళ కూడా ఆయనకు బెయిల్ రాలేదు. కృష్ణదాస్ అనారోగ్యంతో బాధపడుతున్నట్లు సమాచారం అందింది. బంగ్లాదేశ్ ప్రభుత్వం అతనికి న్యాయం జరిగేలా చూడాలి. ఆ నమ్మకం మాకు ఉందని తెలిపారు.

## ప్రార్థనా స్థలాల చట్టంపై సుప్రీంకోర్టులో ఒవైసీ పిటిషన్




ఢిల్లీ: దేశంలో ప్రార్థనా స్థలాల అంశంపై ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దేశవ్యాప్తంగా ప్రార్థనా స్థలాల చట్టం 1991 అమలు చేయాలని కోర్టును ఒవైసీ కోరారు. దీంతో, ఇదే అంశంపై దాఖలైన ఇతర పిటిషన్లతో ఒవైసీ పిటిషన్ జత చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అన్ని పిటిషన్లపై వచ్చే నెల 17న విచారణ చేపట్టనున్నట్టు కోర్టు తెలిపింది. ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దేశవ్యాప్తంగా ప్రార్థనా స్థలాల చట్టం 1991 అమలు చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో నేడు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం విచారణ జరిపింది. విచారణ సందర్భంగా ఇదే అంశంపై దాఖలైన ఇతర పిటిషన్లతో ఒవైసీ పిటిషన్ జత చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అనంతర, అన్ని పిటిషన్లపై ఫిబ్రవరి 17న విచారణ జరుపుతామని సంజీవ్ ఖన్నా ధర్మాసనం వెల్లడించింది.

## అర్థ, పూర్ణ, మహాకుంభమేళాల్లో తేడాలేమిటి..
## ఈసారి ఎందుకంత ప్రత్యేకం




ప్రపంచంలోని హిందువులంతా ఎంతో పవిత్రమైనదిగా భావించే మహాకుంభమేళా ఈనెల(జనవరి)లోనే జరగనుంది. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ప్రధానంగా జరిగే మహాకుంభమేళాకు ముమ్మర సన్నాహాలు జరుగుతున్నాయి. మహాకుంభమేళా 2025, జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకూ జరగనుంది. ఈసారి మహాకుంభమేళాను అత్యంత భారీ స్థాయిలో నిర్వహిస్తున్నారు. ఈ మేళాకు కోట్లాది మంది భక్తులు తరలివచ్చి, పుణ్యస్నానాలు చేయనున్నారు. కుంభమేళా అనేది అర్థకుంభమేళా, పూర్ణకుంభమేళా, మహాకుంభమేళా అనే వర్గాలుగా జరుగుతుంటుంది. ఈ మూడూ వేర్వేరు సమయాల్లో జరుగుతాయి. దీని వెనుక ప్రత్యేక కారణం కూడా ఉంది. దేశంలోని నాలుగు ప్రదేశాలలో కుంభమేళా జరుగుతుంటుంది. వీటిలో హరిద్వార్, నాసిక్, ఉజ్జయిని, ప్రయాగ్‌రాజ్‌లున్నాయి. కుంభమేళా సమయంలో భక్తులు గంగా, గోదావరి, క్షిప్రా నదులలో భక్తిప్రపత్తులతో పుణ్యస్నానాలు ఆచరిస్తారు. ప్రయాగ్‌రాజ్‌లో త్రివేణి సంగమంలో భక్తులు పుణ్య స్నానాలు చేస్తారు. ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే మేళాను అర్ధ కుంభమేళా అంటారు. ఇది యూపీలోని ప్రయాగ్‌రాజ్, ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లలో మాత్రమే జరుగుతుంది. ఈ అర్థకుంభమేళాకు కోట్లాది మంది భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు చేస్తారు. పూర్ణ కుంభమేళా విషయానికొస్తే ఇది ప్రతీ 12 సంవత్సరాలకు ఒకసారి వస్తుంది. ఇది ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణీ సంగమ తీరంలో జరుగుతుంది. గతంలో అంటే 2013లో పూర్ణకుంభమేళా జరిగింది. ఇప్పుడు 2025లో మరో పూర్ణ కుంభమేళా వచ్చింది. అయితే దీనికి మహాకుంభమేళా అనే పేరుపెట్టారు. దీని వెనుక ఒక కారణం కూడా ఉంది. ప్రయాగ్‌రాజ్‌లో 12 సార్లు పూర్ణ కుంభమేళా జరిగిన దరమిలా ఇప్పుడు మరోమారు జరుగుతున్నందున దీనికి మహాకుంభమేళా అనే పేరు పెట్టారు. పూర్ణ కుంభమేళా 12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తుండగా, 12 పూర్ణకుంభమేళాల తరువాత మహాకుంభమేళా వస్తుంది.

## నైట్ క్లబ్‌పై కాల్పులు.. 11 మందికి గాయాలు



వాషింగ్టన్: నూతన సంవత్సం వేళ అమెరికాలో వరుస దాడులు చోటుచేసుకుంటున్నాయి. లూసియానా రాష్ట్రంలో ఓ వాహనంతో ఒక దుండగుడు బీభత్సం సృష్టించి, 15 మందిని పొట్టనపెట్టుకున్న ఘటన మరువకముందే మరో ఘటన చోటుచేసుకుంది. న్యూయార్క్‌లోని ఓ నైట్ క్లబ్ లో సామూహిక కాల్పుల కలకలం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 11 మందిపై కాల్పులు జరిగాయి. గాయాల పాలైనవీరంతా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన క్వీన్స్ నగరంలోని అమేజురా నైట్ క్లబ్‌లో చోటుచేసుకుంది. జనవరి ఒకటిన రాత్రి 11:45 గంటల ప్రాంతంలో ఈ కాల్పులు జరిగాయి. సిటిజన్ యాప్ నివేదిక ప్రకారం కాల్పులకు పాల్పడిన ఇద్దరు దుండగులు పరారీలో ఉన్నారు. అమేజురా ఈవెంట్ హాల్ జమైకా లాంగ్ ఐలాండ్ రైల్ రోడ్ స్టేషన్‌కు సమీపంలో ఉంది. రాత్రి 11:45 గంటల ప్రాంతంలో తుపాకీ కాల్పుల శబ్దం వినపడటంతో స్థానికంగా ఒక్కసారిగా భయాందోళనకర వాతావరణం నెలకొంది. న్యూయార్క్ పోలీస్ డిపార్ట్‌మెంట్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుంది. భద్రతా కారణాల దృష్ట్యా చుట్టుపక్కల రోడ్లను మూసివేశారు. దీనికిముందు లాస్ వెగాస్ లోని ట్రంప్ ఇంటర్నేషనల్ హొటల్ వెలుపల ట్రక్‌లో పేలుడు సంభవించింది. గడచిన 24 గంటల్లో వరుసగా మూడు దాడుల ఘటనలు చోటుచేసుకోవడం గమనార్హం.

# కొత్త ఏడాదిలో రూపాయి దారెటు?



28 ఫిబ్రవరి 2014న కర్నాటకలోని హుబ్లీలో జరిగిన ర్యాలీలో నరేంద్ర మోడీ 'మన దేశ రూపాయి పతనమైంది.రూపాయి విలువ నిరంతరం పతనమవు తోంది. అటల్ జీ ప్రభుత్వ హయాంలో రూపాయి విలువ డాలర్‌కు 40-45 ఉంది కానీ ఈ ప్రభుత్వంలో రూపాయి 62, 65, 70 రూపాయలకు పడిపోతూనే ఉన్నది. దిగుమతులు పెరుగు తూనే ఉన్నాయి, ఎగుమతులు తగ్గుతూనే ఉన్నాయి. ఎగుమతులను పెంచడం, దిగుమతులను తగ్గించడం ఒక తెలివైన ప్రభుత్వ పని.సంక్షోభాలు వస్తాయి,కానీ సంక్షోభ సమయంలో నాయకత్వం దిక్కులేని, నిస్సహాయంగా ఉంటే, సంక్షోభం చాలా తీవ్రంగా మారుతుంది అది మన దేశానికి సంబంధించినది. ఢిల్లీ పాలకులు దేశ రక్షణ గురించి గానీ,రూపాయి విలువ పతనం గురించి గానీ ఆందోళన చెందకపోవడం దురదృష్టకరం. రూపాయి డాలర్‌ను బలంగా ఎదుర్కోగలిగేలా గత మూడు నెలలుగా రూపాయి పతనమవుతున్నా ప్రభుత్వం ఏమీ చేయడం లేదు. ఒక్కసారి రూపాయి పతనం అవుతూనే ఉంటే, ప్రపంచ శక్తులు దాని పూర్తి ప్రయోజనాన్ని పొందుతాయి. దీన్ని ఆపడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది' అంటూ నాటి ప్రభుత్వాన్ని నిందించారు.తీరా నరేంద్రమోడీ ప్రధానిగా ఏలుబడిలోకి వచ్చి పదేండ్లు దాటిన తర్వాత అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువ పతనమౌతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది.ప్రస్తుత క్యాలెండర్ సంవత్సరంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ ఒక శాతం క్షీణించింది. ఇదే ఒక రికార్డు కాగా, నాలుగురోజులుగా ఈ పతనం మరింత దిగ్భ్రాంతికర స్థాయికి చేరింది. రూపాయి విలువ 85.08కి పడిపోయింది. ఇది ఆ ముందు రోజుతో పోలిస్తే 14 పైసల తగ్గుదల. అంటే ఒక్క డాలర్‌కు బదులుగా 85 రూపాయల ఎనిమిది పైసలు చెల్లించాల్సి వస్తుందన్నమాట! రూపాయి విలువ ఈ స్థాయిలో పతనం కావడం గతంలో ఎన్నడూ లేదు. అందుకే ఈ పరిణామం ఆర్థిక నిపుణుల్లో కలకలం రేపింది. రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా హడావిడిగా దిద్దుబాటు చర్యలు చేపట్టింది. దీర్ఘకాలంలో ఈ చర్యలు ఏమాత్రం సుస్థిర ఫలితాలను సాధిస్తాయో వేచి చూడాల్సిందే! రూపాయి పతనం కొంత కాలంగా కొనసాగుతూనే ఉండటమే ఈ సందేహాలకు కారణం. సెప్టెంబర్ నెల నుండి ఈ పతనం స్పష్టంగానే కనిపిస్తోంది. సెప్టెంబర్ 12న డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.83.98కి పడిపోయింది. అప్పట్లో అదో రికార్డు. ఆ స్థాయికి రూపాయి విలువ పడిపోవడం అదే మొదటిసారి కావడంతో కలకలం రేగింది. మార్కెట్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఆర్థిక నిపుణులు రకరకాల విశ్లేషణలు చేశారు. అయితే, ప్రజలను చీల్చి ఎన్నికల పబ్బాలను గడుపుకునే పనిలో ఉన్న మోడీ ప్రభుత్వానికి అప్పట్లో ఈ విషయమే పట్టలేదు. ఫలితంగా పతనంలో రూపాయి కొత్త రికార్డులు సృష్టించడం ప్రారంభమైంది. గత పదేండ్లలో డాలర్‌తో రూపాయి మారకపు విలువ 25 శాతం పతనమైంది. అప్పట్లో 3వేల రూపాయలు ఉండే ఇంటి అద్దె ఇప్పుడు 15వేలు అయింది. ఆ లెక్కన అప్పట్లో నెలకు 10వేలు సంపాదించేవారు. ఇప్పుడు నెలకు దాదాపు 50వేలు దాకా సంపాదించాలి.ఆ స్థాయిలో సామాన్యుల వేతనాలు పెరుగుతున్నాయా? లేదు కదా! కాబట్టి రూపాయి పతనం వల్ల నష్టపోతున్నది పేదలు,మధ్య తరగతి, సామాన్యులే.పదేండ్ల కిందట ఒక డాలర్ కోసం మనం 63 రూపాయలు చెల్లించాల్సి వచ్చేది. మరి ఇప్పుడు 85రూపాయలు చెల్లించాల్సి వస్తోంది.అమెరికాతో పోల్చితే ఇం డియా చాలా వేగంగా వృద్ధి చెందుతున్న దేశమని చెబుతున్న మోడీ సర్కార్, అలాంటప్పుడు రూపాయి బలపడాలి కదా? ఎందుకు పతనమవుతోంది అనే ప్రశ్నకు సమాధానం లేదు? దీనికి ప్రధాన కారణం డాలర్ అంతర్జాతీయ స్టాండర్డ్ కరెన్సీగా ఉండటమే.ప్రతీ దేశమూ విదేశాలతో వ్యాపారం చేసేందుకు డాలర్ల రూపంలో చేస్తున్నాయి. దాంతో డాలర్ విలువ పెరుగుతూనే ఉంది.ఆ స్థాయిలో రూపాయి విలువ పెరగట్లేదు. మనం విదేశాలతో రూపీలో వాణిజ్యం చేస్తే, రూపాయి బలపడగలదు. కానీ అమెరికా అందుకు ఒప్పుకోకపోగా ఆంక్షలు విధిస్తోంది. మోడీ నాడు బైడెన్, నేడు ట్రంప్‌తో బాగా స్నేహపూరితంగానే వ్యవహరిస్తున్నారు కదా! మరి అలాంటప్పుడు రూపాయి బలోపేతానికి తీసుకున్న చర్యలేంటి? రూపాయి బలహీనపడుతోంది అనే పదం సాధారణ ప్రజలకు సూటిగా అర్థం కాదు. అందుకని, దాని ప్రభావం మనపై ఎలా పడుతుందో మనకు ప్రత్యక్షంగా తెలియదు.కానీ పరోక్షంగా ఆ ఎఫెక్ట్ కనిపిస్తూ ఉంటుంది.ఇదివరకు కూరగాయలు కొంటే వంద రూపాయలకి సంచి నిండేది, ఇప్పుడు 500 పెట్టినా నిండట్లేదు కదా? దీనికి కారణం రూపాయి పతనం అవుతుండటమే. ఒక్క కూరగాయలే కాదు ఉప్పులు, పప్పులు,నూనెలు, ఇంట్లో వాడే ప్రతీ నిత్యవసరాల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. రూపాయి విలువ పడిపోతుంటే ధరలు మరింత పెరగడం ఖాయం. దీనివల్ల వల్ల పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కూడా బాగా పెరుగుతాయి. ఎందుకంటే.. మనం విదేశాల నుంచి చము రును ఎక్కువగా కొంటున్నాం. దాంతో భారీగా చెల్లింపులు జరుపుతున్నాం. దాంతో చమురును ఎక్కువ ధరకు కొన్నట్లు అవుతోంది.దాని నుంచి తీసే పెట్రోల్, డీజిల్,గ్యాస్ సహా పెట్రో ఉత్పత్తుల ధరలన్నీ పెరుగుతూనే ఉన్నాయి. ఇకపోతే ద్రవ్యోల్బణం. ఇదే మన కొంపలు ముంచుతోంది.ధరలు పెరగడమే ద్రవ్యోల్బణం.మన నెలవారీ బడ్జెట్ ప్రతీ నెలా పెరుగుతూనే ఉంది.కారణం ద్రవ్యోల్బణం. కోడిగుడ్డు ఒకప్పుడు 25 పైసలు తర్వాత రూపాయి అయ్యింది.గతేడాది ఐదు, ఈ ఏడాది 8 రూపాయలైంది. కారణం ద్రవ్యో ల్బణమే. కోళ్ల దాణా,కరెంటు ఖర్చు,కూలీ వేతనాలు, నిర్వ హణ ఖర్చులు,రవాణా ఖర్చులు ఇలా అన్నీ పెరుగుతూ గుడ్డు ధర కూడా పెరిగింది.మరి అన్నీ ఎందుకు పెరిగాయి? అదే ద్రవ్యోల్బణం.ఇలా ఒకదానిపై ఒకటి ఆధారపడుతూ ధరలు పెరుగుతూనే ఉన్నాయి.ఇంకా ఎన్నాళ్లు ఈ డాలర్ ఆధిపత్యం? ఆసియాలో రూపీ రూపంలో వాణిజ్యం జరపాలనే డిమాండ్లు ఉన్నాయి. ఈ దిశగా అడుగులు పడితే మన కష్టాలు తీరగలవు. రూపాయి విలువ బాగా పెరిగి మన ద్రవ్యోల్బణం తగ్గుతుంది.అప్పుడు అన్నీ తక్కువ ధరకే లభించే అవకాశముంది.బ్రిక్స్ దేశాలు ఉమ్మడి కరెన్సీని ప్రవేశపెట్టి డాలర్‌కి చెక్ పెట్టాల్సిన టైమ్ వచ్చినట్లే. కాబట్టి ఇప్పటికైనా అడుగులు పడకపోతే, నూట నలభై కోట్ల మంది భారతీయులు మరింతగా నష్టపోతారు. అయితే ఈ నష్ట నివారణ చర్యలు జరగాలంటే రిజర్వ్ బ్యాంక్ తన చేతిలో ఉన్న ద్రవ్య పరపతి విధాన సమీక్ష ద్వారా దీన్ని కట్టడి చేయవచ్చు.ఇది సులువైన అంశం కాదు.ఆర్‌బీఐ తన వద్ద ఉన్న విదేశీ మారక ద్రవ్యాన్ని మార్కెట్‌లోకి విడుదల చేస్తే మన దగ్గర ఉన్న నిల్వలు పడిపోతాయి గనుక ఇది కూడా మంచి పరిణామం కాదు.మన ఎగుమతులను, ఉత్పాదకత, సామర్థ్యాలను పెంచుకోవాలి. ప్రభుత్వాలు ఉద్యోగ కల్పన, మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలి.దీంతో ఉత్పత్తి పెరిగి ఎగుమతులు చేయడం ద్వారా విదేశీ మారక ద్రవ్యం ఆర్జించి రూపాయిని స్థిరీకరించవచ్చు.మౌలిక వసతుల కల్పన, శాంతి భద్రతలను మెరుగుపర్చడం చేస్తే విదేశీ పర్యాటకుల సంఖ్యను పెంచవచ్చు.దేశీయంగా ఎలక్ట్రానిక్స్ సంస్థలు నెలకొల్పడం, ఉన్నవాటి సామర్థ్యాన్ని, ఉత్పత్తిని పెంచి దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించాలి.దిగుమతుల్లో ప్రముఖపాత్ర వహిస్తున్న ఇంధన అవసరాల కోసం దేశీయ సంస్థల్ని పురి కొల్పి, ఎక్కువ ఉత్పత్తిని సాధించేలా చేయాలి.ప్రత్యామ్నాయ ఇంధన వనరుల ఉత్పాదకతను పెంచుకోవడం ద్వారా స్వయం సమృద్ధి సాధించే అవకాశం ఉంది.దేశీయ ఉత్పత్తులపై సుంకాలను తగ్గించడం ద్వారా ఎగుమతులకు అవకాశం కల్పించాలి.

# కిరాణా దుకాణాలకు 'క్విక్' ముప్పు




ఆన్ లైన్ షాపింగ్, ఈ - కామర్స్ పోర్టల్స్ రాకతో వస్తువుల కొనుగోలు సులభతరమైంది. నగరాలు, పట్టణాల్లో ఇలా ఆర్డర్ పెడితే, అలా సరుకులు ఇంటి ముందు దర్శనమిస్తున్నాయి. డిజిటల్ చెల్లింపులు వేగం పుంజుకోవడంతో ఆన్ లైన్ షాపింగ్ కూడా అదే స్థాయిలో పెరిగిపోతుంది. వినియోగదారుడు షాపుల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండాపోతుంది. కావల్సిన నిత్యావసరాలు, కోరుకున్న బ్రాండ్ వస్తువులు చౌక ధరల్లో నిమిషాల వ్యవధిలోనే ఇంటికి చేరకుంటున్నాయి. కాలు కదపకుండానే సరుకులు ఇంటికి చేరుకోవడంతో ఆన్ లైన్ షాపింగ్ పట్ల అత్యధికులైన పట్టణవాసుల మొగ్గు చూపుతున్నారు. గడపదాటకుండానే సరుకులు కొనే వ్యవస్థలు అందుబాటులోకి కావడంతో నగరాలు, పట్టణాల్లోని కిరాణా దుకాణాలు వెలవెల పోయే పరిస్థితి నెలకొంది. బిజినెస్ టూ బిజినెస్ సంస్థ నిర్వహించిన ఒక సర్వే ప్రకారం దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న కిరాణా దుకాణాలు, బడ్డీ కోట్లు సుమారు 6.65 మిలియన్ల వరకు ఉంటాయి. తెలంగాణలో 35 లక్షల వరకు ఉండవచ్చని అంచనావేశారు. మారు మూల గ్రామాల్లో ప్రతి వంద కుటుంబాలకు ఒకటి చొప్పున బడ్డీ కొట్టు, చిన్న పాటి కిరాణా దుకాణం ఉందని ఆ సంస్థ ఒక నివేదికలో పేర్కొంది. ఈ దుకాణాలు గ్రామీణుల నిత్యావసరాలు తీర్చడంతో పాటుకు పలువురికి స్థానికంగా ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయి. ఈ దుకాణాలు అన్ని గ్రామాల్లో ఉండటం, పట్టణాలకు దూరంగా, రవాణా సౌకర్యం పెద్దగా లేని ప్రాంతాల్లో ఏర్పాటు కావడంతో అన్ని రకాల బ్రాండ్లు ఈ దొరకడం కష్టం. అందుబాటులో ఉన్న సరుకులతోనే గ్రామీణ వినియోగదారులు సర్దుకుపోవలసి ఉంటుంది. ఇటీవలి కాలంలో క్విక్ కామర్స్ సేవల నుండి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని కిరాణ దుకాణాలు తీవ్రమైన పోటీని ఎదుర్కొనవలసి వస్తుంది. ఇప్పటికే అనేక మంది దుకాణాలను మూసివేయడంతో వాటిపై ఆధారపడి జీవిస్తున్న అత్యధికులు ఉపాధి కోల్పోతున్నారు. మరిన్ని దుకాణాలు మూసివేసేందుకు సిద్ధమవుతున్నారు. క్విక్ కామర్స్ సేవల నుండి పోటీని ఎదుర్కొలేక పోతున్నామని దుకాణదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వియోగదారుల అవసరాలు తీర్చలేక, క్విక్ కామర్స్ సంస్థల స్థాయిలో రాయితీలు ఇవ్వలేక పోతున్నామంటున్నారు. దేశ వ్యాప్తంగా 94 శాతం మంది గ్రామీణ ప్రజలు తమ నిత్యావసరాల కోసం కిరాణా దుకాణాలపై ఆధారపడి జీవిస్తున్నారు. గత కొంత కాలంగా క్విక్ కామర్స్ పోర్టల్స్ అందరికీ అందుబాటులోకి రావడం, ఆన్ లైన్ షాపింగ్ వ్యవస్థలు గ్రామాలకు విస్తరించడం, సూపర్ మార్టులు ఏర్పాటు చేయడం, సరకులన్నింటిపైన ఎక్కువ మొత్తంలో రాయితీలు ఇవ్వడం, అనేక బ్రాండ్లను, కావలసిన వస్తువులన్నింటిని ఒకే చోటు అందుబాటులో ఉంచడం, ఆన్ లైన్ షాపింగ్ సౌకర్యం కల్పించి సరుకులను ఇంటికి ఉచితంగా చేర్చడం లాంటి ఈ కామర్స్ సంస్థల వ్యాపార వ్యూహాలను కిరాణ దుకాణదారులు తట్టుకోలేక పోతున్నారు. ఇటీవలి కాలంలో కిరాణా దుకాణాల ట్రెండ్ తగ్గింది. కిరాణా దుకాణాలకు పోటీగా సూపర్ మార్టులు ఏర్పాటవుతున్నాయి. ఈ సూపర్ మార్టుల్లో షాపింగ్ చేయడం చాలా సులభం అని వినియోగదారులు భావిస్తున్నారు. సూపర్ మార్టులు బిజినెస్ టూ కన్స్యూమర్ మోడల్ ను అనుసరించడం లాంటి వ్యూహాలతో ముందుకు రావడంతో గ్రామీణ వినియోగదారులకు కిరాణా దుకాణాలకు దూరమవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని కిరాణా దుకాణాల కోసం ప్రత్యేక టెక్నాలజీ వ్యవస్థలను అందుబాటులోకి తేవలసి ఉందని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కిరాణా దుకాణాల పాత్రను కనుమరుగు చేసే యత్నాలను అడ్డుకొనవలసి ఉందంటున్నారు. క్విక్ కామర్స్ సేవల నుండి కిరాణా దుకాణాలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందంటున్నారు. గ్రామీణులకు కిరాణా దుకాణాల ద్వారా మెరుగైన సేవలను అందించడంతో పాటుగా స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేదిగా ప్రభుత్వం చర్యలకు పూనుకోవాలని కోరుతున్నారు. భారతదేశం అనేక జీవనమార్గాలకు, అనేక రకలైన వాణిజ్య ప్రక్రియలకు పుట్టినిల్లు. ఈ దేశంలో చిన్న, మధ్యతరగతి రిటైలర్ల మనుగడ గ్రామీణ, నగర వాణిజ్యాల మధ్యన అత్యంత కీలకమైనది. స్థానిక వ్యాపారాలు సాగని పక్షంలో ఉపాధి అవకాశాలు కోల్పోయి గ్రామీణ పేదరికం పెరిగే ప్రమాదం ఉంది. ప్రాంతీయ ఉత్పత్తులపై కార్పొరేట్ రిటైలర్ల ఆధిపత్యం పెరిగి, స్వదేశీ సొగసులను కోల్పోవడానికి దారితీస్తోంది. తక్కువ ధరల వ్యూహంతో వినియోగదారులను ఆకర్షించే కార్పొరేట్ సంస్థలు, కొంత కాలానికే గరిష్ట ధరలను పెంచుతూ మోసానికి పాల్పడే ప్రమాదం పొంచి ఉంటుంది. అన్ని వ్యవస్థలను సమతుల్యం చేస్తునే గ్రామీణ కిరాణా దుకాణాలను కాపాడటం కోసం కేంద్ర ప్రభుత్వం నిర్దిష్టమైన కార్యాచరణకు పూనుకొనవలసి ఉంటుంది.

# మహత్తరమైనది మాతృభాష




బుడిబుడి నడకలు వేసే పిల్లవాడికి తల్లిదండ్రులే తొలి గురువులు. అమ్మ, అత్త, తాత, నాన్న వంటి పదాలు నేర్పుతూ, మాతృభాషను పిల్లవాడు త్వరితగతిన నేర్చుకునేందుకు దోహదం చేస్తుంటారు. ఇంట్లో కుటుంబసభ్యులందరూ మాట్లాడేది మాతృభాషే అయినప్పుడు పిల్లవాడు కూడా భాష ను సునాయాసంగా అలవరచుకుంటాడు. కానీ, విద్య, ఉద్యోగావకాశాలను దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులే 'ముందుచూపు'తో పిల్లవాడిపై ఆంగ్లభాషను రుద్దుతున్నారు. అమ్మ, నాన్న వంటి పదాలు నేర్పడానికి బదులు మమ్మీ, డాడీ అంటూ ఆంగ్లపదాలతో పసిమనసులో గందరగోళం సృష్టిస్తున్నారు. కొందరు తల్లిదండ్రులు ఇంట్లో మాతృభాషను నేర్పుతున్నా, మూడో ఏడాది వచ్చేసరికల్లా పిల్లవాణ్ని ఇంగ్లీషు మీడియం స్కూల్లో వేస్తున్నారు. ఫలితంగా, ఏ భాష మీదా పట్టు సంపాదించలేక పిల్లలు రెంటికీ చెడిన రేవడిలా తయారవుతున్నారన్న భాషా శాస్త్రవేత్తల హెచ్చరికలు అరణ్యఘోషే అవుతున్నా యి. ఏ భాష నేర్చుకోవడానికైనా మాతృభాష పునాదివంటిది. మాతృభాష బాగా నేర్చుకున్న పిల్లవాడు ఇతర భాషలనూ నేర్చుకుంటాడన్న ఇంగితం తల్లిదండ్రులకు పట్టడం లేదు. ఈ నేపథ్యంలో విజయవాడ వేదికగా రెండు రోజులపాటు జరిగిన ఆరవ ప్రపంచ తెలుగు మహాసభలు మాతృభాష ప్రాధాన్యాన్ని, తెలుగును కాపాడుకోవలసిన అవసరాన్ని, అగత్యాన్ని నొక్కిచెప్పడం ఎంతైనా ముదావహం. భారత రాజ్యాంగంలోని 345వ అధికరణం.. రాష్ట్రాలు తమ ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా స్వీకరించడానికి అధికారమిచ్చింది. ఇందులో భాగంగానే తెలుగును పరిపాలనా భాషగా చేసేందుకు యాభయ్యేళ్ల క్రితమే ప్రయత్నాలు మొదలయ్యాయి. 1966లోనే తెలుగు అధికారభాషగా గుర్తిం పు పొందింది. ప్రభుత్వ శాఖలు ఇకపై తెలుగులోనే ఉత్తర ప్ర త్యుత్తరాలు నడపాలని అప్పట్లోనే తీర్మానించినా, ఇప్పటికీ అ నేక కార్యాలయాలు, న్యాయస్థానాల్లో ఆంగ్లానిదే అగ్రస్థానం. పాలకుల భాష, పాలితుల భాష వేర్వేరుగా ఉండటంవల్ల సా మాన్యుడికి ప్రయోజనం చేకూరడం లేదనేది వాస్తవం. సగటు మనిషికి తన సమస్యను మాతృభాషలో చెప్పుకునే వీలు ఉం డాలి. అధికారులు సైతం ప్రజలకు మాతృభాషలోనే వివరిం చే వెసులుబాటు ఉండాలి. ప్రభుత్వ కా ర్యకలాపాలు, న్యాయస్థానాల్లో రాతకోతలన్నీ ఆంగ్లభాషలో జరుగుతున్నప్పుడు మాతృభాషను నేర్చుకుని ప్రయోజనం ఏమిటన్న సామాన్యుడి ప్రశ్నకు సమాధానం చెప్పవలసిన బా ధ్యత ప్రభుత్వాలదే. ప్రభుత్వ కార్యాలయాల్లో చిరు ఉద్యోగు లు మొదలుకుని ఉన్నతాధికారుల వరకూ ఉత్తర ప్రత్యుత్తరాలు ఆంగ్లంలోనే సాగుతున్నాయన్నది నిర్వివాదాంశం. కోర్టు పరిభాష ఇప్పటికీ సగటు మనిషికి కొరుకుడు పడటం లేదు. జిల్లా కోర్టుల వరకూ వాదనలు, తీర్పులూ మాతృభాషలోనే వెలువరించేందుకు అక్కడక్కడ ప్రయత్నాలు జరుగుతున్నా, ప్రభుత్వపరంగా చేయూత కొరవడుతోంది. ఆంగ్లంలో ఉన్న న్యాయశాస్త్రాన్ని, చట్టాలను తెలుగీకరించి, వాదనలు, తీర్పులు తెలుగులో వెల్లడిస్తే సామాన్యుడికి కాస్త వెసులుబాటుగా ఉంటుంది. వాడుక లేకపోవడమే మాతృభాష వినాశనానికి దారితీస్తోంది. దీనికితోడు, ఆంగ్లభాషలోని అనేక పదాలకు తెలుగు అర్థాలు లేకపోవడంవల్ల తెలుగు మాట్లాడేవారు అనివార్యంగా ఆంగ్ల పదాలను అరువు తెచ్చుకోవలసిన దుస్థితి ఏర్పడుతోంది. ఈ విషయమై భాషాశాస్త్రవేత్తలు దృష్టి సారించి, కొత్త పదాల సృష్టికి పూనుకోవాలి. ప్రభుత్వ తోడ్పాటు ఉంటనే ఇది సాధ్యమవుతుంది. ప్రపంచవ్యాప్తంగా తెలుగు మాట్లాడేవారి సంఖ్య తొమ్మిది కోట్ల పైచిలుకే. ప్రపంచభాషల్లో 17వ స్థానాన్ని తెలుగు భాష ఆక్రమించడం తెలుగువారందరికీ గర్వకారణం. అయినప్పటికీ పరభాషా వ్యామోహం కారణంగా తెలుగు భాష అంతరించిపోతోందన్న వాస్తవాన్ని మరచిపోకూడదు. కనీసం ముప్పై శాతం పిల్లలు మాతృభాషను నేర్చుకోవడం మానేస్తే ఆ భాష ఉనికి ప్రమాదంలో పడినట్టేనని యునెస్కో చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భ ంగా గమనార్హం. ఆ విధంగా చూస్తే, ప్రస్తుతం తెలుగు భాష ప్రమాదంలో పడిందనే చెప్పుకోవాలి. ఈ ప్రమాదం ఒక్క తెలుగుకే కాదు, ఆంగ్ల భాషాప్రవాహంలో పడి కొట్టుకుపోతున్న అనేక భాషలది ఇదే పరిస్థితి. తెలుగులో మాట్లాడటం ఆత్మన్యూనతగా భావిస్తూ, ఇంగ్లీషులో మాట్లాడటమే గౌరవమనే భావననుంచి తెలుగువారు బయటపడాలి. ఇప్పటికీ చైనా, జపాన్ వంటి దేశాలు మాతృభాషలకే పట్టంగడుతున్న విషయం విస్మరించరానిది. పరాయి భాషలో మా ట్లాడే ప్రతి మాటా గుర్తు తెచ్చుకుని మాట్లాడతాం, కానీ మా తృభాష నిద్రలో సైతం అసంకల్పితంగా వస్తుంది. మాతృభాషకు, పరభాషకు మధ్య గల ఈ అంతరాన్ని ప్రతి ఒక్కరూ గ మనించి, మాతృభాష ప్రాధాన్యాన్ని, ప్రాముఖ్యతను గుర్తించాలి. మాతృభాష తల్లిపాలవంటిది, పరభాష పోతపాలవంటిదన్న మహనీయుడు కొమర్రాజువారి మాటలు అక్షర సత్యాలు!